ANDHRAJYOTHY
ఆంధ్రజ్యోతి
5
శ్రీ పొట్టిశ్రీరాములు
నెల్లూరు
జిల్లా వార్తలు
మంగళవారం, 2 జూలై 2024





ఇచ్చిన మాట ఎన్డీఏ ప్రభుత్వం నిలబెట్టుకుంది. సూర్యోదయానికల్లా లబ్ధిదారు తలుపు తట్టి మరీ పెన్షను సొమ్ము అందజేసింది. మొన్నటిదాకా చాలీచాలని సొమ్ముతో నెట్టుకొచ్చిన అవ్వాతాతలు ఒక్కసారిగా రూ.7వేల నగదు కళ్లారా చూసి మురిసిపోయారు. ఇక తమ కష్టాలు తీరినట్టేనని ఆనందంతో ఉబ్బితబ్బిబ్బయ్యారు.

బోసినవ్వులు

విరబూశాయ్!



నెల్లూరులో పెన్షను సొమ్ము అందజేస్తున్న మంత్రి నారాయణ, ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డి

ప్రాణం ఉన్నంతవరకు టీడీపీతోనే..

విద్యుత్ షాక్‌తో నా ఎడమ చేయి, కుడి కాలు పూర్తిగా తొలగించబడ్డాయి. అప్పటినుంచి మంచానికే పరిమితమయ్యా. నా తల్లిదండ్రులు ఇద్దరూ చనిపోయారు. 2014లో చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు నాకు రూ.3వేలు పింఛన్ మంజూరు చేశారు. ఎన్నికల్లో దివ్యాంగులకు రూ.6వేలు పింఛన్ ఇస్తానంటే టీడీపీకి ఓటు వేశా. నేడు ఎన్నికల మ్యానిఫెస్టో ప్రకారం సీఎం కాగానే మొదటి నెలలోనే మూడు వేలు ఉన్న పింఛన్ రూ.6వేలకు పెంచి ఇంటికే వచ్చి ఇచ్చారు. చంద్రబాబునాయుడు నా పాలిట కనిపించే దేవుడు. ఆయనకు జీవితాంతం రుణపడి ఉంటా. ప్రాణం ఉన్నంత వరకు టీడీపీకే నా ఓటు.



- శ్రీనివాసులు, దివ్యాంగుడు, సంగం

చంద్ర బాబుకు రుణపడి ఉంటాం

పింఛను సొమ్మే నాకు ఆధారం. ఇలాంటి పరిస్థితుల్లో పింఛన్ మొత్తాన్ని రూ.5 నుంచి రూ.15వేలకు పెంచడం ఎంతో ఆనందంగా ఉంది. మాలాంటి పేదలకు ఇది భరోసాగా ఉంటుంది. ఇక నా అవసరాలకు ఎవర్నీ డబ్బు అడగాల్సిన అవసరం ఉండదు. చంద్రబాబుకు జీవితాంతం రుణపడి ఉంటాం.



- షేక్ నాయబ్ రసూల్, దాసరిపల్లి, ఉదయగిరి

పేదల పక్షపాతి

మాట చెప్పినట్లుగా గతంలో ఇస్తున్న పింఛన్‌కు మరో వెయ్యి పెంచి రూ.4 వేలతోపాటు మే, ఏప్రిల్, జూన్ మాసాలకు సంబంధించిన బకాయిలు కలిపి మొత్తం రూ.7వేలు అందించడంతో చంద్రబాబునాయుడు పేదల పక్షపాతిగా మారారు. మా బాధలు అర్థం చేసుకుని ఇలా చేయడం గొప్ప విషయం.



- గొల్లపల్లి లక్ష్మయ్య, ఏసీ కాలనీ, దుత్తలూరు

● అట్టహాసంగా సామాజిక పింఛన్ల పంపిణీ

● ఆరు గంటలకే ప్రారంభమైన కార్యక్రమం
● పెరిగిన పింఛన్ అందుకోవడంతో వెల్లివిరిసిన ఆనందం
● ఇళ్లకు వెళ్లి అందజేసిన మంత్రులు, ఎమ్మెల్యేలు
● తొలి రోజునే 94.99 శాతం పంపిణీ
● ఊరూరా చంద్రబాబుకు పాలభిషేకం

నెల్లూరు, జూలై 1 (ఆంధ్రజ్యోతి) : పేదల మోములో ఆనందం వెల్లివిరిసింది. ఎన్డీఏ కూటమి ఇచ్చిన మాట ప్రకారం పింఛను మొత్తాన్ని పెంచి ఒకటవ తేదీనే ఇంటి వద్ద అందజేయడంతో పేదల కుటుంబాల్లో సంతోషం నిండింది. జిల్లావ్యాప్తంగా సోమవారం జరిగిన సామాజిక పింఛన్ల పంపిణీ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని తలపించింది. మంత్రుల నుంచి గ్రామస్థాయి నాయకుల వరకు, కలెక్టర్ మొదలు సచివాలయ ఉద్యోగి వరకు ప్రతి ఒక్కరూ పేదల గడప తొక్కి డబ్బులు అందజేయడం విశేషం. ఇచ్చిన మాట నిలబెట్టుకున్నందుకు ప్రతి గ్రామం, వార్డులో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. తొలిరోజునే దాదాపుగా లబ్ధిదారులందరూ పింఛను సొమ్ము అందుకున్నారు. ఉద్యోగులంతా నిబద్ధతతో పింఛన్లు పంపిణీ చేయడంతో సోమవారం సాయంత్రం ఆరు గంటలకు 94.99 శాతం పంపిణీ పూర్తయ్యింది. మొత్తం 3,13,757 పింఛన్లకుగాను 2,98,044 పింఛన్లు అందించారు. అత్యధికంగా దగదర్తిలో 96.86 శాతం, కందుకూరులో 96.78, సైదాపురంలో 96.55 శాతం పింఛన్ల పంపిణీ జరిగింది. కొడవలూరులో 96.52 శాతం, బుచ్చిరెడ్డిపాళెం 96.46, ఆత్మకూరు అర్బన్ 96.44, కలువాయి 96.44, ఉలవపాడు 96.32, ఏఎస్‌పేట 96.3 శాతం పంపిణీ జరిగింది. ఒక్క లింగసముద్రం మినహా మిగిలిన అన్ని మండలాల్లోనూ పింఛన్ల పంపిణీ 90 శాతం పూర్తయింది. ఇక మరో 15,713 మందికి మాత్రమే పింఛన్ అందజేయాల్సి ఉంది. వీరిలో చాలా వరకు ఇళ్ల వద్ద అందుబాటులో లేకపోవడంతో వారికి ఉద్యోగులు పింఛన్ అందించలేకపోయారు.



● **ఇంటింటికీ పింఛన్**

ఉదయం ఆరు గంటలకే పింఛన్ల పంపిణీ కార్యక్రమం మొదలైంది. ప్రజాప్రతినిధులంతా ఈ కార్యక్రమంలో పాల్గొని పేదలకు ఇళ్లకు వెళ్లి పింఛన్ నగదును అందజేశారు. నెల్లూరు నగరంలో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. యలమవారిదిన్నె, జెండావీధి, కపాడిపాలెం, వెంకటేశ్వరపురం ప్రాంతాల్లో పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్ సొమ్ము లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. రాష్ట్ర దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి ఎంపీ వేమిరెడ్డితో కలిసి ఆత్మకూరు నియోజకవర్గంలో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆత్మకూరు, సంగం, ఏఎస్‌పేట, చేజర్ల, మర్రిపాడు, అనంతసాగరం మండలాల్లోని పలు గ్రామాల్లో ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు నగదు అందజేశారు. సర్వేపల్లి నియోజకవర్గంలోని వెంకటాచలం, మనుబోలు మండలాల్లో ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్‌ను అందించారు. ముత్తుకూరు, టీపీ గూడూరు మండలాల్లో సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి, పొదలకూరు మండలంలో సోమిరెడ్డి శృతిరెడ్డిలు పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నెల్లూరు రూరల్ నియోజకవర్గంలో ఎమ్మెల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి ఎంపీ వేమిరెడ్డితో కలిసి పేదలకు పింఛన్లు పంపిణీ చేశారు. రూరల్ పరిధిలోని గ్రామాల్లో పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం హరి నారాయణన్ పరిశీలించారు. కోవూరు నియోజకవర్గ పరిధిలోని బుచ్చి, కొడవలూరు, కోవూరు మండలాల్లో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి, ఎంపీ వేమిరెడ్డిలు పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లను పంపిణీ చేశారు. పడుగుపాడులో కలెక్టర్ పరిశీలించారు. కావలి నియోజకవర్గ పరిధిలోని కావలి పట్టణం, కావలి రూరల్, దగదర్తి, బోగోలు, అల్లూరు మండలాల్లో ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి పేదల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందించారు. ఉదయగిరి నియోజకవర్గంలోని ఉదయగిరి, జలదంకి, కలిగిరి, కొండాపురం మండలాల్లో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పింఛన్ల పంపిణీ కార్యక్రమాల్లో పాల్గొన్నారు. కందుకూరు, వలేటివారిపాలెం, ఉలవపాడు, గుడ్లూరు మండలాల్లో కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు ఇంటింటికి వెళ్లి లబ్ధిదారులకు పింఛన్లు అందించారు. వీరితోపాటు టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు, కార్యకర్తలు కూడా పాల్గొన్నారు.



పొదలకూరులో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న పింఛనుదారులు



వెంకటాచలంలో పింఛను పంపిణీని పరిశీలిస్తున్న కలెక్టర్ హరినారాయణన్



కందుకూరులో ఎమ్మెల్యే ఇంటూరి....



కోవూరులో ఎంపీ వేమిరెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి..



నెల్లూరు : వృద్ధురాలితో వేలిముద్ర వేయిస్తున్న సచివాలయ ఉద్యోగి



కావలిలో పింఛనిస్తున్న ఎమ్మెల్యే క్రిష్ణారెడ్డి



సీతారామపురంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్..



వెంకటాచలంలో ఎమ్మెల్యే సోమిరెడ్డి..



సంగం : పింఛను అందిస్తున్న మంత్రి ఆనం రామనారాయణరెడ్డి

సోలార్ విద్యుత్‌ను సద్వినియోగం చేసుకోండి

నెల్లూరు (జడ్పీ) : పెరుగుతున్న విద్యుత్ వినియోగాన్ని తట్టుకునేందుకు కేంద్ర ప్రభుత్వం మంజూరుచేసిన పీఎం సూర్యఘర్ సౌర్ విద్యుత్ పథకాన్ని ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని విద్యుత్ శాఖ ఎస్ఈ విజయన్ ఒక ప్రకటనలో కోరారు. ఇప్పటికే వెయ్యి దరఖాస్తులు వచ్చాయని పేర్కొన్నారు. ఒక్కో కుటుంబానికి నెలకు 300యూనిట్లు పొందడమే కాకుండా ఏడాదికి రూ.15వేలు ఆదా అవుతుందని తెలిపారు.

సోమవారం జాతీయ వైద్యుల దినోత్సవం.. వైద్యులంతా ఉత్సాహంగా గడిపారు. తాము చేసిన, భవిష్యత్తులో తాము సాధించబోయే ప్రగతినీ వివరిస్తూ ఆనందంగా గడిపారు. ఇంతలో ఓ చేదు వార్త అందరినీ కలచి వేసింది. ఓ డాక్టర్ మరణవార్త విని అంతా శోకసంద్రంలో మునిగిపోయారు.

ఉదయం నుంచి తోటి వైద్యులతో కలిసి శిక్షణలో ఆమె ఉత్సాహంగా పాల్గొంది. భోజన విరామం తర్వాత కూడా అదే ఉత్సాహంతో సహచరులతో మాట్లాడారు. అయితే, ఆ తర్వాత వచ్చిన ఓ ఫోన్ కాల్ ఆ గొంతును మూగబోయేలా చేసింది. ఫోన్ మాట్లాడుతూ మొదటి అంతస్థు నుంచి నాల్గవ అంతస్థుకు చేరుకున్న డాక్టర్ అక్కడ ఏం జరిగింది.. ఫోన్‌లో అవతల వ్యక్తి ఏమన్నాడో ఏమో గానీ కిందకు దూకి బలవన్మరణానికి పాల్పడింది. సోమవారం నెల్లూరు వైద్యవిద్య కళాశాలలో జరిగిన ఈ ఘటన అందరినీ విషాద వదనంలోకి నెట్టేసింది.



డాక్టర్ జ్యోతి (ఫైల్)

ఏం జరిగిందో..

ఆ ఇంట ఆరిన జ్యోతి!

● నాల్గవ అంతస్థు నుంచి దూకి యువ వైద్యురాలి మృతి? ● మృతురాలు చిత్తలూరు పీహెచ్‌సీ డాక్టర్
● ఫోన్‌లో మాట్లాడిందెవరో? : ఆరా తీస్తున్న పోలీసులు ● ప్రభుత్వ వైద్య విద్య కళాశాలలో ఘటన
● కారణాలు తెలియవంటున్న భర్త ● 'డాక్టర్స్ డే' రోజునే విషాదం





ఘటనాస్థలిని పరిశీలిస్తున్న పోలీసులు, జ్యోతి మృతదేహం

నెల్లూరు (వైద్యం)/చేజర్ల జూలై 1 : చేజర్ల మండలం చిత్తలూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నంబూరి జ్యోతి (34) డాక్టరుగా పని చేస్తోంది. 2022, సెప్టెంబరులో డాక్టర్‌గా బాధ్యతలు చేపట్టిన జ్యోతి రోగులు, సహచరులతోనూ కలవిడిగా ఉండేదని తెలిసింది. అందరిచేత మన్ననలు అందుకుంటున్న జ్యోతి కేన్సర్ వ్యాధిపై శిక్షణ కోసం సోమవారం నెల్లూరులోని ప్రభుత్వ వైద్య కళాశాలకు వచ్చారు. మధ్యాహ్నం భోజన విరామం అనంతరం శిక్షణలో ఉండగా ఫోన్ రావటంతో మాట్లాడుతూ హడావిడిగా మొదటి అంతస్థు నుంచి నాల్గవ అంతస్థుకు చేరుకుంది. సుమారు మధ్యాహ్నం 2.30 గంటల ప్రాంతంలో హడావిడిగా వెళ్లిన వైద్యురాలు ఫోన్‌లో మాట్లాడుతూ ఒత్తిడికి గురైనట్లు తెలుస్తోంది. ఈ పరిస్థితుల్లో అక్కడ నుంచి జ్యోతి కిందకు పడిపోయిన శబ్దాన్ని విని శిక్షణలో ఉన్న వైద్యులు బయటకు పరుగులు తీశారు. వెంటనే జీజీహెచ్‌కు తరలించగా అప్పటికే జ్యోతి చనిపోయినట్లు వైద్యులు నిర్ధారించారు. కాగా, నాల్గవ అంతస్థులో నాలుగు అడుగుల ఎత్తు లో ఇనుప కంచె ఉంది. జారి కింద పడేందుకు అవకాశం లేదు. మానసిక సంఘర్షణకు లోనయిన జ్యోతి పైనుంచి కిందకు దూకి ఉండవచ్చని తోటి వైద్యులు చెబుతున్నారు. నాల్గవ నగర పోలీసులు కేసు నమోదు చేసి వైద్యురాలు మృతికి గల కారణాలపై ఆరా తీస్తున్నారు. కాగా, మృతురాలి భర్త రవిబాబు కూడా ప్రభుత్వ జనరల్ ఆసుపత్రిలో ఆర్థోపెడిక్ వైద్యుడిగా పనిచేస్తున్నారు. వీరికి మూడేళ్ల పాప ఉంది. హైదరాబాదులో ఉంటున్న జ్యోతి తల్లిదండ్రులు వస్తే తప్ప అసలు విషయాలు వెలుగులోకి రావు. ఘటనాస్థలిని ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపాల్ వసుంధర దేవి, జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ సిద్దానాయక్, డిప్యూటీ సూపరింటెండెంట్ మస్తాన్‌బాషా పరిశీలించారు.

● **రాత్రే సినిమాకు కూడా వెళ్లాం..**

భార్య మృతితో డాక్టర్ రవి శోకసంద్రంలో మునిగిపోయారు. ఆదివారం రాత్రి ఇద్దరం సినిమాకు వెళ్లామని, సోమవారం ఉదయం కూడా తానే ప్రభుత్వ వైద్య కళాశాలలో శిక్షణకు తీసుకొచ్చినట్లు చెప్పారు. తన భార్య మృతికి కారణాలు చెప్పలేకున్నామని ఆవేదన వ్యక్తం చేశారు.

ఓపెన్ స్కూల్ ఫలితాల విడుదల

● టెన్త్‌లో 22, ఇంటర్‌లో అట్టడుగు స్థానం

నెల్లూరు (విద్య), జూలై 1: సార్వత్రిక విద్యాపీఠం (ఓపెన్ స్కూల్) ఫలితాల్లో టెన్త్‌లో 22, ఇంటర్‌లో 26వ స్థానంలో జిల్లా నిలిచింది. జూన్‌లో జరిగిన టెన్త్, ఇంటర్ ప్రాక్టికల్స్, పబ్లిక్ పరీక్షల ఫలితాలు సోమవారం విడుదల చేశారు. టెన్త్‌లో 275 మందికి 108 మంది (39.27 శాతం), ఇంటర్‌లో 585 మందికి 211 మంది (36.07 శాతం) ఉత్తీర్ణత సాధించారు. పాసైన విద్యార్థులు మార్కుల జాబితాలను www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్లు అధికారులు తెలిపారు. కాగా అభ్యాసకులు జవాబు పత్రాల రీకౌంటింగ్, రీవెరిఫికేషన్‌కు ఈ నెల 13వ తేదీలోగా దరఖాస్తు చేసుకోవచ్చని, రీకౌంటింగ్‌కు ఒక సబ్జెక్ట్‌కు రూ.200, రీవెరిఫికేషన్‌కు ఒక సబ్జెక్ట్‌కు రూ.1000 ఆన్‌లైన్‌లో చెల్లించాలన్నారు. పూర్తి వివరాలకు దర్గామిట్టలోని జడ్పీ బాలికోన్నత పాఠశాలలో ఉన్న పరీక్షల విభాగంలో సంప్రదించాలని తెలిపారు.



దర్గా ముందు వర్షపు నీరు



చిన్న వర్షానికే ఇలా..

మరి పండుగనాడు ఎలా!

మత సామరస్యానికి ప్రతీకగా నెల్లూరులో జరిగే రొట్టెల పండుగ మరో పదిహేరు రోజుల్లో ఆరంభం కానుంది. కోరికలు తీరి కొందు.. కొత్త కోరికల కోసం ఇంకొందరు దేశ విదేశాల నుంచి ఎంతోమంది భక్తులు బారాషహీద్ దర్గాకు తరలివస్తారు. రాష్ట్ర పండుగగా జరిగే రొట్టెల పండుగ కోసం నగర పాలక సంస్థ విస్తృత ఏర్పాట్లు చేస్తోంది. అయితే, ఆదివారం అర్ధరాత్రి తర్వాత కురిసిన వర్షానికి దర్గా ప్రాంగణంలోని లోతట్టు ప్రాంతలన్నీ జలమయం అయ్యాయి. ఎటు చూసినా బురద నెలకొంది. ఇప్పుడే ఇలా ఉంటే.. మరి రొట్టెల పండుగ జరిగే వారం రోజుల పరిస్థితి ఏమిటన్న చర్చ నడుస్తోంది. ఇప్పటికైనా జిల్లా అధికార యంత్రాంగం స్పందించి లోతట్టు ప్రాంతంలో గ్రావెల్ తోలి కంకరతో చదును చేయాల్సిన అవసరం ఉంది.

- స్టాఫ్ ఫొటోగ్రాఫర్, నెల్లూరు







నీరు ఇలా ఉంటే ఏర్పాట్లు సజావుగా సాగేనా?!

పిల్లల పార్కులో పిచ్చికుక్క స్వైరవిహారం

● 8 మందికి గాయాలు



కుక్క కాటుతో వాకర్‌కు గాయాలు

నెల్లూరు(సిటీ), జూలై 1: నెల్లూరులోని చిల్డ్రన్స్ పార్కులో సోమవారం ఉదయం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. వాకర్స్‌పై దాడికి పాల్పడడంతో 8 మందికి గాయాలయ్యాయి. పార్కు ప్రహరీ ఒకదగ్గర పడిపోయింది. దీనిని అధికారులెవ్వరు పట్టించుకోకపోవడంతో ఈ మార్గం నుంచి నిత్యం కుక్కలు లోపలకు వస్తున్నాయి. ఇదే క్రమంలో ఓ పిచ్చికుక్క లోపలకు వచ్చి అక్కడున్న జనాలను చూసి స్వైరవిహారం చేసింది. 8 మందిని కరవడంతో మిగిలినవారందరు భయభ్రాంతులకు గురై పరుగులు తీశారు. దీంతో కొందరు దానిని రాళ్లు, కర్రలతో కొట్టి చంపేశారు. సమాచారం అందుకున్న కార్పొరేషన్ సిబ్బంది అక్కడకు చేరుకుని కుక్కను చెత్తవాహనంలో బయటకు తరలించారు. క్షతగాత్రులు వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందారు. ఈ ఘటనతో పార్కు నిర్వహణ అధికారులపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

విద్యుదాఘాతంతో ఒడిశా వాసి మృతి



గ్యాస్‌పాట్ సబరా మృతదేహం

కావలి రూరల్, జూలై 1: కావలి మండలం ఒట్టూరులోని ఓ రొయ్యల గుంట వద్ద పనిచేస్తున్న గ్యాస్‌పాట్ సబర(20) విద్యుదాఘాతంతో మృతి చెందాడు. రూరల్ పోలీసుల కథనం మేరకు... ఒడిశాకు చెందిన గ్యాస్‌పాట్ సబర, వంశీ, సాయి కూలి పనుల కోసం వచ్చి, మూడేళ్లుగా నాయుడు సుబ్బారావు రొయ్యల గుంటల వద్ద పనిచేస్తున్నారు. ఆదివారం రాత్రి గుంటల వద్ద ప్యాన్లు వేసేందుకు వెళ్లిన గ్యాస్‌పాట్ సబర విద్యుదాఘాతానికి గురై అపస్మారక స్థితికి చేరుకున్నాడు.వెంటనే అతన్ని పట్టణంలోని ఏరియా వైద్యశాలకు తరలించగా, పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లు ధ్రువీకరించారు. దీంతో రొయ్యల గుంటల యజమాని నాయుడు సుబ్బారావు మృతుడి తల్లిదండ్రులు శిల్పా సబరా, జయన్ సబరలకు సమాచారం అందజేశారు. పోస్టుమార్టం కోసం మృతదేహాన్ని మార్చురీలో భద్రపరిచారు. గ్యాస్‌పాట్ తల్లిదండ్రుల ఫిర్యాదు మేరకు రూరల్ సీఐ శ్రీనివాసరావు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

శ్రీరామ్‌చిట్స్‌లో అగ్ని ప్రమాదం



మంటలు ఆర్పుతున్న అగ్నిమాపక సిబ్బంది

నెల్లూరు(క్రైం), జూలై 1: నగరంలోని శ్రీరామ్‌చిట్స్ కార్యాలయంలో సోమవారం అగ్ని ప్రమాదం జరిగింది. గాంధీబొమ్మ సమీపంలోని కొత్తహాలు ఆనుకొని రెండు అంతుస్తుల భవనం మొదటి అంతస్తులో బ్యాంక్ ఆఫ్ బరోడా, రెండవ అంతస్తులో శ్రీరామ్ చిట్స్ కార్యాలయం, పెంట్‌హౌస్‌లో భవన యజమాని ఉంటున్నారు. మరోవైపు నర్సింగ్ హోమ్ ఉంది. ఈ క్రమంలో శ్రీరామ్‌చిట్స్ కార్యాలయం నుంచి పొగలు రావడాన్ని గమనించిన ఓ బ్యాంకు సెక్యూరిటీ గార్డు అబ్దుల్ రజాక్ అగ్నిమాపక సిబ్బందికి సమాచారం అందించారు. నెల్లూరు అగ్నిమాపక అధికారి హుటాహుటిన సంఘటనా స్థలానికి చేరుకుని లోపలికి ప్రవేశించారు. అప్పటికే లోపల ఉన్న ఫర్నీచర్, కంప్యూటర్‌లు దగ్ధమయ్యాయి. అనంతరం మంటలు అదుపు చేశారు.

అంబేడ్కర్ నగర్‌లో నగదు, నగలు అపహరణ



మనుబోలు, జూలై 1: మండల కేంద్రమైన మనుబోలులోని అంబేడ్కర్ నగర్‌లో ఓ ఇంట్లో చోరీ జరిగిన సంఘటన సోమవారం వెలుగులోకి వచ్చింది. బాధితుల కథనం మేరకు వివరాలిలా ఉన్నాయి. కాలనీకి చెందిన చెముడుగుంట యేసోబు వెంకటగిరి ఆర్టీసీ డిపోలో కానిస్టేబుల్‌గా పనిచేస్తున్నాడు. శనివారం యేసోబు ఇంటికి తాళం వేసి భార్యతో కోట మండలంలోని విద్యానగర్‌లో బంధువుల ఇంటికి వెళ్ళాడు. సోమవారం మధ్యాహ్నం ఇంటికి రాగా తలుపులు తీసి ఉండడాన్ని గుర్తించారు. అలాగే ఇంట్లోని బీరువా తలుపులు తీసి దుస్తులు చిందరవందరగా పడిఉన్నాయి. దీంతో చోరీ జరిగిన సమాచారం మనుబోలు పోలీసులకు అందించారు. ఇంట్లో ఉన్న రూ.50వేలు నగదు, మూడు సవర్ల బంగారు నగలు గుర్తుతెలియని వ్యక్తులు పట్టుకెళ్ళారంటూ బాధితుడు పోలీసులకు ఫిర్యాదుచేశాడు.

గుర్తుతెలియని వాహనం ఢీ : ఒకరి మృతి

సంగం, జూలై 1: సిద్ధిపురం సమీపంలోని ముంబాయి రహదారిపై సోమవారం రాత్రి గుర్తు తెలియని వాహనం ఢీకొని గ్రామానికి చెందిన రామయ్య (42) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. దళితవాడ నుంచి రహదారికి అవతల ఉన్న సోదరి ఇంటికి వెళ్తుండగా రోడ్డు దాటే సమయంలో ఈ ఘటన చోటుచేసుకుంది. సమాచారం అందుకున్న కుటుంబ సభ్యులు సంఘటన స్థలం వద్దకు వెళ్లి పోలీసులకు సమాచారం అందించారు. మృతుడికి ఇంకా వివాహం కాలేదు. తల్లితో కలిసి ఉంటున్నారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

డయేరియా నిర్మూలనకు ముందస్తు చర్యలు

● పోస్టర్ ఆవిష్కరించిన కలెక్టర్



పోస్టర్ ఆవిష్కరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు(వైద్యం), జూలై 1 : ప్రస్తుతం వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో జిల్లాలో డయేరియా ప్రబలకుండా నిర్మూలన చర్యలు చేపట్టాలని కలెక్టర్ హరినారాయణన్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో డయేరియా నివారణ పోస్టర్‌ను ఆయన ఆవిష్కరించి మాట్లాడుతూ డయేరియా లక్షణాలు కనిపించకుండా ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు. పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకునేలా, నీటి నిల్వలు లేకుండా చేసేలా అవగాహన కల్పించాలన్నారు. డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య మాట్లాడుతూ జూలై 1 నుంచి 31వ తేదీ వరకు డయేరియా నిర్మూలనపై ప్రజలకు అవగాహన కలిపంచేందుకు ప్రత్యేక కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. ప్రతి ఇంట్లో రెండు ఓఆర్‌ఎస్ ప్యాకెట్లు ఉండాలని, 14 జింక్ మాత్రలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్, డీసీహెచ్ఎస్ డాక్టర్ రమేష్‌నాథ్, ఆరోగ్యశ్రీ కోఆర్డినేటర్ డాక్టర్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

'సోమశిల'లో 10.136 టీఎంసీల నీరు నిల్వ

అనంతసాగరం, జూలై 1: సోమశిల పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 77.988 టీఎంసీలు కాగా సోమవారానికి డ్యాంలో 10.136 టీఎంసీల నీరు నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఎగువ నుంచి 378 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తుండగా దిగువ డెల్టాకు 200, ఉత్తర, దక్షిణ కాలువలకు 10 క్యూసెక్కులు సరఫరా చేస్తున్నారు.

చేపల అక్రమ వేటపై విచారణ చేపట్టండి

● కావలి మత్స్యశాఖ ఏడీకి మత్స్యశాఖ జేడీ నాగేశ్వరావు ఆదేశాలు

కలువాయి, జూలై 1: స్థానిక చెరువులో అక్రమ చేపల వేటపై అందిన ఫిర్యాదుపై సమగ్ర విచారణ చేయాలని మత్స్యశాఖ జాయింట్ డైరెక్టర్ ఎం.నాగేశ్వరావు కావలి మత్స్యశాఖ ఏడీ శ్రీనివాసులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో పాటు చెరువులో అక్రమ చేపల వేట నిలిపి వేయాలని కలువాయి పోలీసులకు సూచించారు. కలువాయి మత్స్య సహకార సంఘం మాజీ అధ్యక్షుడు వజ్రాల శ్రీనివాసులు, ఇతర సొసైటీ సభ్యులు వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ ద్వారా చేపల వేటపై మాత్స్యశాఖ జేడీకి ఫిర్యాదు చేశారు. చెరువుపై ఎలాంటి అధికారం లేకపోయినా కలువాయి జెడ్పీటీసీ బి.అనిల్‌కుమార్‌రెడ్డి సొసైటీ పాలకవర్గంను తన చేతుల్లో పెట్టుకుని కలువాయి చెరువులో చేపలు పట్టించి విక్రయించారని ఈ ఫిర్యాదులో పేర్కొన్నారు. సుమారు రూ.2కోట్లు విలువ చేసే మత్స్య సంపదను రాత్రి పూట దొంగతనంగా పట్టుకుపోయాని దీనిపై విచారణ జరిపి వారిపై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ మేరకు విచారణ చేసి నివేదిక అందజేయాలని జేడీ ఆదేశాలు జారీ చేశారు.

చికెన్ ధరలు

నెల్లూరు పౌల్ట్రీ అసోసియేషన్

	కిలో
బాయిలర్ లైవ్	130
లేయర్ లైవ్	120
స్కిన్ చికెన్	234
స్కిన్‌లెస్	260
లేయర్	204

బంగారం, వెండి ధరలు

బంగారం (22 క్యారెట్లు)

ఒక గ్రాము ధర	రూ.6837
వెండి కిలో ధర	రూ. 90,300
వెండి ఒక గ్రాము	రూ. 92.30

గుప్తనిధుల కోసం
దుర్గం గుల్ల!

● నాటి సంపద కోసం అక్రమార్కుల బరితెగింపు
● విలువైన చారిత్రాత్మక కట్టడాల పెకలింపు
● ముఠాలకు సహకరిస్తున్న స్వార్థపరులు



దుర్గంపై తవ్వకాలు జరిపిన చిన్న మసీదు

ఉదయగిరి, జూలై 1 : రాయలోరి రాజ్యంపై రాబందుల కళ్లు పడ్డాయి. ఆనాడు వీధుల్లో వజ్రవైడూర్యాలు రాశులుగా పోసి అమ్మడం, అప్పటి కట్టడాల్లో వజ్రవైడూర్యాలు అమితంగా పోసి నిర్మించినట్లు చరిత్ర చెబుతోంది. అప్పటి ఆనవాళ్లను పెకలిస్తే ఆనాటి సంపదను సొంతం చేసుకోవచ్చనే దురాశతో స్థానికులతోపాటు ఇతర జిల్లాలకు చెందిన కొంత మంది ముఠాగా ఏర్పడి దుర్గాన్ని గుల్లచేస్తున్నారు. భూగర్భంలో ఉన్న నిధులు వెలికి తీసేందుకు తవ్వకాలు జరుపుతున్నారు. ఉదయగిరి దుర్గాన్ని 1563లో శ్రీకృష్ణదేవరాయులు, 1618లో గోల్కొండ నవాబులు, 1626లో ఢిల్లీ చక్రవర్తులు పాలించారు. అప్పట్లో దుర్గంపై ఎనిమిది కోటలు, రాజ ప్రాసాదాలు, రాణి వాసాలు, ప్రార్థనా మందిరాలు, ధాన్యాగారాలు, నాట్యశాలలు, ఏకాంత నివాసాలు, గోషా మసీదు, చిన్న, పెద్ద మసీదులు, కొనేర్లు, వెయ్యి మెట్ల బావి ఉండేవి. ఈ నిర్మాణాలను వజ్రవైడూర్యాలతో చేపట్టి ఉంటారని కొందరి నమ్మకం. అలాగే ఉదయగిరిలో 365 ఆలయాలు వాటి ముంగిట కోనేరులు ఉన్నాయి. చుట్టుపక్కల గ్రామీణ ప్రాంతాల్లో రాజుల కాలంలో నిర్మించిన అనేక కట్టడాల ఆనవాళ్లు ఉన్నాయి. స్థానికుల సహాయ సహకారాలతో చిత్తూరు, కడప, తిరుపతి, అనంతపురం, బెంగళూరు, చెన్నై, హైదరాబాదు తదితర ప్రాంతాలకు చెందిన కొంతమంది ముఠాగా ఏర్పడి పురాతన గ్రంథాలను సేకరించి వాటి ఆధారంగా తవ్వకాలు జరుపుతున్నారు. ఇందుకోసం పూజలు కూడా చేస్తున్నట్లు సమాచారం. గుప్తనిధుల తవ్వకాల ముఠాలకు మద్యం, భోజనాలు స్థానికులు సరఫరా చేస్తుండడంతో వారి పని నిరంతరాయంగా సాగుతోంది.

● **భారీగా పేలుడు పదార్థాల స్వాధీనం**

గుప్తనిధుల తవ్వకాలకు ముఠాలు వాడుతున్న అనేక రకాల పరికరాలను ఇటీవల అటవీ శాఖాధికారులు స్వాధీనం చేసుకున్నారు. మూడు నెలల క్రితం దుర్గంపై ఉన్న కోనేరు సమీపంలో భారీస్థాయిలో జెలిటిన్‌స్టిక్స్ పేలుడు పదార్థాలు, వంట పాత్రలు, నిత్యావసర వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. రెండు రోజుల క్రితం డ్రిల్లింగ్ యంత్రాలు, సుత్తి, రాడ్లు, పేలుడుకు ఉపయోగించే స్టార్టర్, ఇతర సామాగ్రిని అధికారులు స్వాధీనం చేసుకున్నారు. అలాగే గుప్తనిధులు గుర్తించే స్కానర్లను సైతం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.

● **గుప్తనిధుల వేటలో మృత్యువాత**

గుప్తనిధుల వేటలో కొందరు మృత్యువాత పడుతున్నారు. రెండేళ్ల క్రితం ఉదయగిరి మండలం సర్వరాబాదు అటవీ ప్రాంతంలో పది మంది రాత్రిపూట గుప్తనిధుల కోసం తవ్వకాలకు వెళ్లారు. వన్యప్రాణులను చంపేందుకు కొందరు ఏర్పాటు చేసిన విద్యుత్ కంచె తగిలి గంగిరెడ్డిపల్లికి చెందిన లోకసాని కృష్ణయ్య మృతి చెందాడు. ఆ సమయంలో తమిళనాడు నుంచి పూజలు చేసేందుకు స్వామిజీని తీసుకొచ్చారు. గతేడాది మే నెలలో దుర్గంపై తవ్వకాలు జరిపేందుకు 12 మందితో కూడిన ఓ ముఠా వెళ్లింది. చిన్న మసీదు నుంచి పెద్ద మసీదుకు వెళ్లే దారి పక్కన కోనేరులో తవ్వకాలు చేపట్టారు. 31న తవ్వకాల్లో జరిగిన బ్లాస్టింగ్‌లో ప్రకాశం జిల్లా పుల్లలచెరువు మండలం ముటుకుల గ్రామానికి చెందిన ఉప్పు శ్రీను మృతి చెందాడు. ఈ తవ్వకాల్లో నెల్లూరు, ప్రకాశం జిల్లాలకు చెందిన కొందరి ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించి అదుపులోకి తీసుకొని విచారించారు. గుప్తనిధుల తవ్వకాల్లో వెలుగుచూడని సంఘటనలు ఉదయగిరి ప్రాంతాల్లో మరెన్నో ఉన్నాయి. గుప్తనిధుల ముఠాలతో పోలీసు, అటవీ శాఖలో పనిచేసే కొంతమంది సిబ్బందికి సత్సంబంధాలు కలిగి ఉన్నట్లు ఈ ప్రాంతవాసులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి ఉదయగిరి దుర్గంపై ప్రత్యేక నిఘా ఉంచి గుప్తనిధుల కోసం తవ్వకాలు జరగకుండా చూడాలని స్థానికులు కోరుతున్నారు.

పల్లెలను వీడని ముఠాలు

గ్రామీణ ప్రాంతాల్లో రాజుల కాలంలో నిర్మించిన అనేక చెరువులు, ఆలయాలు, పురాతన కట్టడాలను సైతం గుప్తనిధుల ముఠా సభ్యులు వదలడంలేదు. గండిపాళెం, తిరుమలాపురం, ఉదయ గిరి, చెరువుపల్లి చెరువుల తూముల ప్రాంతాల్లో పూజలు నిర్వహించి తవ్వకాలు జరిపారు. గుడినరవ, సున్నంవారిచింతల ఆలయాల వద్ద ఉన్న నంది విగ్రహాలు చోరీకి గురయ్యాయి. ఉదయగిరి ఆనకట్టలోని కల్యాణ మండపాన్ని గతంలో ధ్వంసం చేశారు. వరికుంటపాడు మండలం కనియంపాడు, బోయమడ గుల, ఉదయగిరి మండలం దాసరిపల్లి కొండ తదితర ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతున్నారు. ఆయా ప్రాంతాల్లో తవ్వకాలు జరిపే ముఠాలను అప్పట్లో పట్టుకున్నా వారిపై చర్యలు తీసుకోకపోవడంతో యథేచ్ఛగా తవ్వకాలు జరుపుతున్నారు.



తవ్వకాలు జరిపిన కోనేరును పరిశీలిస్తున్న పోలీసులు (ఫైల్)



అటవీ అధికారులు స్వాధీనం చేసుకున్న డ్రిల్లింగ్ యంత్రాలు

ప్రజల సమస్యలు సత్వరం పరిష్కరించాలి

● జిల్లా కలెక్టర్ హరినారాయణన్



అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ హరినారాయణన్

నెల్లూరు (హరనాథపురం), జూలై 1: ప్రజా సమస్యల పరిష్కార వేదికకు వచ్చే అర్జీలను క్షుణ్ణంగా పరిశీలించి సత్వరం పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్‌లోని తిక్కన భవన్‌లో జరిగిన ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొన్న కలెక్టర్ ప్రజల నుంచి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుంచి అందే అర్జీలతోపాటు వృద్ధులు, దివ్యాంగుల సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలన్నారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ సేదుమాధవన్, డీఎంహెచ్‌వో డాక్టర్ పెంచలయ్య, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

నేడు న్యాయవాదులు విధుల బహిష్కరణ

నెల్లూరు (లీగల్), జూలై 1: కేంద్ర ప్రభుత్వం కొత్తగా తెచ్చిన క్రిమినల్ చట్టాలకు వ్యతిరేకంగా నెల్లూరు బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం కోర్టు విధులు బహిష్కరించనున్నట్లు బార్ అసోసియేషన్ అధ్యక్ష, సంయుక్త కార్యదర్శి వీ.ఉమామహేశ్వర్ రెడ్డి, ఎస్‌వీఎల్ వరప్రసాదరావు పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వం కొత్తగా ప్రవేశపెట్టిన క్రిమినల్ చట్టాలు భారతీయ నాగరిక్ న్యాయ సురక్ష సంహిత 2023, భారతీయ సాక్ష్య అధినియం-2023, భారతీయ న్యాయ సనహిత-2023కి వ్యతిరేకంగా ఒక రోజు కోర్టు విధులు బహిష్కరించి నిరసన తెలియజేయాలని సోమవారం మధ్యాహ్నం అత్యవసరంగా బార్ అసోసియేషన్ ఎగ్జిక్యూటివ్ కమిటీ సమావేశంలో తీర్మానించామని తెలిపారు. ఈ కార్యక్రమానికి న్యాయమూర్తులు, న్యాయవాదులు సహకరించాలని కోరారు.

'డెంగ్యూ'కు గురికాకుండా జాగ్రత్త!

● జిల్లా వైద్యఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య



ర్యాలీని ప్రారంభిస్తున్న డీఎంహెచ్‌వో పెంచలయ్య

నెల్లూరు(వైద్యం), జూలై 1 : డెంగ్యూ వ్యాధికి గురికాకుండా ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ పెంచలయ్య తెలిపారు. సోమవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవ సదస్సు, డీఎంహెచ్‌వో కార్యాలయం నుంచి బోసుబొమ్మ వరకు అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా డీఎంహెచ్‌వో మాట్లాడుతూ దోమలు కుట్టకుండా తగిన జాగ్రత్తలు తీసుకుని తద్వారా ప్రాణాంతక వ్యాధులకు దూరంగా ఉండాలని చెప్పారు. ఏడిస్ ఈజిప్ట్ అనే దోమ ద్వారా డెంగ్యూ వ్యాధి వస్తుందని, దీనిపై అప్రమత్తంగా ఉండాలన్నారు. నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని తెలిపారు. అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఖాదర్‌వలి మాట్లాడుతూ దోమల నివారణపై యుద్ధం ప్రకటించాలన్నారు. గ్రూప్ మీటింగ్‌లు ఏర్పాటు చేసి దోమల నివారణపై ప్రజల్లో చైతన్యం తీసుకురావాలని కోరారు. జిల్లా మలేరియా అధికారి హుస్సేనమ్మ మాట్లాడుతూ వర్షాకాలం ఆరంభం అయినందున దోమలు విరివిగా వృద్ధి చెందే అవకాశం ఉందన్నారు. ప్రతి శుక్రవారం డ్రైడే నిర్వహిస్తున్నామని, ఇళ్లలో నీటి నిల్వలు లేకుండా అవగాహన కలిగిస్తున్నామని చెప్పారు. అనంతరం డెంగ్యూ నివారణపై పోస్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీడీ ప్రోగ్రాం అధికారి డాక్టర్ సుధీర్‌కుమర్, డెమో శ్రీనివాసులకావు, ఏఎంవో నాగార్జున, మలేరియా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

బడి-ఈడు పిల్లలు ఇక బడిలోనే..

● జిల్లాలో విస్తృతంగా 'నేను బడికి పోతా' : సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి

నెల్లూరు(విద్య), జూలై 1 : బడిఈడు పిల్లలందరూ ఇకపై కచ్చితంగా బడిలో ఉండేలా అన్ని చర్యలు చేపట్టి వందశాతం లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు కృషి చేస్తున్నామని సమగ్రశిక్ష అదనపు ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ సీహెచ్.ఉషారాణి తెలిపారు. జిల్లా విద్యాశాఖ కార్యాలయంలోని ఎస్ఎస్ఏ కార్యాలయంలో సోమవారం ఆమె విలేకర్లతో మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నేను బడికిపోతా కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు జూన్ 13 నుంచి ఈనెల 12వ తేదీ వరకు విస్తృతంగా నిర్వహిస్తున్నామన్నారు. ర్యాలీలు, సదస్సుల ద్వారా పిల్లల తల్లిదండ్రులకు చదువు ప్రాధాన్యం వివరిస్తూ బడిబయట పిల్లలను బడికి రప్పిస్తున్నామన్నారు. దీనికోసం జిల్లా, మండల, గ్రామస్థాయిల్లో కమిటీలు ఏర్పాటు చేశామన్నారు. పిల్లలను యూడైస్‌లో నమోదు చేయడంతో పాటు సమగ్ర సమాచారాన్ని సేకరించి ప్రభుత్వ లక్ష్యాన్ని పూర్తి చేసేందుకు సమష్టి కృషి చేస్తున్నామని, గ్రామాల్లోని ఇంటింటి సర్వే చేయించి 6 నుంచి 14 ఏళ్లలోపు పిల్లలను బడిలో చేర్పించేలా కృషి చేస్తున్నామన్నారు. దీనికి సంబంధించిన నివేదికలను ప్రతిరోజూ జిల్లా కేంద్రానికి, జిల్లా నుంచి రాష్ట్ర కార్యాలయానికి అందచేస్తున్నామని తెలిపారు. జిల్లాలో అన్ని పాఠశాలల్లో 1.75 లక్షల విద్యా కిట్లు పంపిణీ చేశామన్నారు. 12 కేజీబీవీల్లో ఈ ఏడాది టెన్త్ ఫలితాల్లో 8 కేజీబీవీలు వందశాతం ఫలితాలు సాధించాయని, ఇంటర్‌లో కూడా 85శాతం ఫలితాలు సాధించామన్నారు. ఉత్తమ ఫలితాలతో ఈ ఏడాది అడ్మిషన్లు వంద శాతం పూర్తి చేశామన్నారు.

విద్యార్థుల ఉన్నతికి కెరీర్ గైడెన్స్

విద్యార్థులు తమ భవిష్యత్‌ను నిర్దేశించుకునేందుకు, త్వరతగతిన జీవితంలో స్థిరపడేందుకు కెరీర్ గైడెన్స్ ఎంతో ఉపయోగపడుతుందని సమగ్రశిక్ష ఏపీసీ సీహెచ్ ఉషారాణి తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు పాఠశాల విద్య సమగ్రశిక్ష ఆధ్వర్యంలో రోటరీక్లబ్, యూనివర్శిటీ ఆఫ్ మెల్‌బోర్న్ సహకారంతో సోమవారం నగరంలోని అవెన్యూస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఉపాధ్యాయులకు కెరీర్ గైడెన్స్‌పై శిక్షణ ఇచ్చారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో 8 నుంచి ఇంటర్ విద్యార్థులకు కెరీర్ ఎడ్యుకేషన్ ప్రోగ్రామ్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు ఉపాధ్యాయులకు మూడు రోజుల పాటు శిక్షణ అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఈవో ప్రసన్నలక్ష్మి, రాష్ట్ర అబ్జర్వర్ డాక్టర్ శారదాకుమారి, గ్లోబల్ ఎడ్యుకేషన్ సొసైటీ సీఈవో రాక్వెల్‌షరీఫ్, డీవీఈవో మధుబాబు, సమగ్రశిక్ష ఏఎంవో సుధీర్‌బాబు, ఎంఈవో ఆర్‌వీ.మురళీధర్, తదితరులు పాల్గొన్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న సమగ్రశిక్ష ఏపీసీ ఉషారాణి

రామలింగేశ్వరుడికి రావణసేవ

● భక్తులతో కిటకిటలాడిన రామతీర్థం

విడవలూరు, జూలై 1: రామతీర్థం గ్రామంలోని కామాక్షీదేవి సమేత రామలిం గేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలను పురస్కరిం చుకుని సోమవారం స్వామివారికి రావణ సేవ ఉత్సవం గౌడ సంఘం ఆధ్వర్యంలో అత్యంత వైభవంగా జరిగింది. మహా శివ భక్తుడైన రావణుడు ఓ సందర్భంలో తానే గొప్ప శివ భక్తుడిననే గర్వంతో కైలాస శిఖరా న్ని లంకకు గైకొని పోవుటకు ప్రయత్నించగా శివుడు రుద్ర రూపంతో తాండవమాడి రావణాసురుడిని భంగపరిచి అతనికి జ్ఞానోదయం కలిగిస్తాడు. ఈసందర్భంగా బ్రహ్మోత్సవాల్లో స్వామివారికి రావణసేవ జరపడం ఆనవాయితీగా వస్తోంది. తొలుత ఆలయ పూజారులు శ్రీకాంత్‌శర్మ, శ్రీనివాస శర్మలు గణపతి పూజ, స్వామి, అమ్మవార్లకు పుణ్యాహవచన, మహన్యాస రుద్రాభిషేకాలు, కుంకుమార్చనలు, నివేదన, బలిహరణ పూజలు నిర్వహించారు. అనంతరం రామతీర్థం పురవీధుల్లో గిన్నె భిక్ష ఉత్సవం నిర్వహించారు. ప్రత్యేకంగా అలంకరించిన రావణ వాహనంపై స్వామి, అమ్మవార్లు గ్రామంలో ఊరేగారు. ఈ వేడుకల్లో కోవూరు ఏఎంసీ మాజీ చైర్మన్ రామిరెడ్డి విజయభానురెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు బెజవాడ వంశీకృష్ణారెడ్డి, ఈవో రామకృష్ణ, గుమస్తా వెంకటేశ్వర్లు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

నేత్రపర్వం గోదా, మహాలక్ష్మి సమేత గురువాయుర్ తిరుకల్యాణం



నెల్లూరు (సాంస్కృతికం) : నెల్లూరులోని అయ్యప్ప స్వామి ఆలయం ప్రాంగణంలో సోమవారం గోదా మహాలక్ష్మి సమేత గురువాయుర్ మహావిష్ణు తిరుకల్యాణం కమనీయంగా జరిగింది. అర్చక స్వాములు కల్యాణ ఘట్టాల అర్థంను భక్తులకు వివరించారు. వార్షిక బ్రహ్మోత్సవాలు సందర్భంగా జరుగుతున్న ఈ కార్యక్ర మాల్లో ఉదయం, సాయంత్రం మహాకుంభారాధన, హోమం, నివేదన, శాత్తుముర్రై జరిగాయి. మధ్యాహ్నం భక్త లకు అన్నప్రసాద వితరణ జరిగింది. ఉభయక ర్తలుగా గంటా రమణయ్యనాయుడు, ప్రమీలమ్మ వ్యవహరించా రు. ఈ ఉత్సవాలను ఆలయ చైర్మన్ శేషగిరిరావు, కార్యదర్శి కత్తుల వెంకటరత్నం, కోశాధికారి గడ్డం రత్నయ్య, కమిటీ సభ్యులు పర్యవేక్షించారు.

4న విద్యా సంస్థల బంద్

నెల్లూరు(విద్య), జూలై 1 : నీట్, నెట్ పరీక్ష పేపర్ లీకేజీని నిరసిస్తూ వామపక్ష విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 4వ తేదీన దేశంలోని ఎల్‌కేజీ నుంచి పీజీ వరకు విద్యా సంస్థల బంద్‌కు పిలుపునిచ్చినట్లు ఎస్ఎఫ్ఐ నేతలు తెలిపారు. అందులో భాగంగా జిల్లాలో బంద్ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. నగరంలోని జిల్లా కార్యాలయంలో సోమవారం జరిగిన విలేకర్ల సమావేశంలో నేతలు మాట్లాడుతూ కీలకమైన నీట్ పరీక్షలో దేశ చరిత్రలో ఎన్నడూ లేనివిధంగా అవకతవకలు జరిగాయన్నారు. నీట్ పరీక్ష నిర్వహించే ఎన్‌టీఏను రద్దు చేయాలని బాధిత విద్యార్థులు కేంద్రానికి విన్నవించుకున్నా స్పందించకపోవడం దారుణమన్నారు. కేంద్ర ప్రభుత్వం వెంటనే స్పందించి పరీక్ష పత్రాల లీకేజీకి కారణమైన నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్‌టీఏ)ను రద్దు చేయాలని, పరీక్ష రాసి నష్టపోయిన విద్యార్థులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సమస్యలపై 4వ తేదీన నిర్వహించే బంద్‌కు విద్యాసంస్థలన్నీ సహకరించి విజయవంతం చేయాలని కోరారు. అనంతరం బంద్‌కు సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు వీ.నరేంద్ర, ఎం.శ్రీహర్ష, ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి షేక్.మస్తాన్‌షరీఫ్, పీడీఎస్‌యూ నేతలు పాల్గొన్నారు.



బంద్ బ్రోచర్లు ఆవిష్కరిస్తున్న విద్యార్థి సంఘం నాయకులు

కావలి
కందుకూరు, ఆత్మకూరు, ఉదయగిరి

ఊరూరా పింఛన్ల పండుగ

● పంపిణీలో పాల్గొన్న మంత్రులు, ఎమ్మెల్యేలు, ప్రజాప్రతినిధులు, ఎన్డీఏ నేతలు
● పలు ప్రాంతాల్లో సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలభిషేకం

జిల్లాలోని వివిధ మండల కేంద్రాల్లోనూ, గ్రామాల్లోనూ సోమవారం పిం ఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజాప్రతినిధులతోపాటు ఎన్డీఏ కూటమి నేతలు ఉదయం ఆరు గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించి, సాయంత్రం ఆరు వరకు కొనసాగించారు. పలుచోట్ల సీఎం చంద్రబాబు ఫ్లెక్సీలకు పాలభిషేకం చేశారు. ఆ వివరాలు..


అనంతసాగరం మండలం గౌరవరంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఆనం


కలిగిరి : పింఛన్ పంపిణీ చేస్తున్న చిరంజీవిరెడ్డి, తదితరులు


లింగసముద్రం : పెదపవనిలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న టీడీపీ శ్రేణులు


వీవీ పాళెం : వెల్లపాలెంలో సీఎం ఫ్లెక్సీకి పాలాభిషేకం చేస్తున్న పింఛన్‌దారులు


కొండాపురం : భీమవరప్పాడులో పింఛన్ల పంపిణీలో పాల్గొన్న టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు

ఆత్మకూరు : సోమవారం వేకువ నుంచే పండుగ వాతావరణంలో పింఛన్ల పంపిణీ ప్రారంభమైంది. ప్రజాప్రతినిధులు, అధికారగణం ప్రతి ఇంటికి వెళ్లి పింఛను సొమ్ము అందించడంతో లబ్ధిదారుల ఆనందానికి అవధులు లేకుండాపోయాయి. ఆత్మకూరు మండలం బట్టేపాడులో ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డితో కలిసి మంత్రి ఆనం పింఛన్లు అందజేశారు. 6వార్డులో ఆనం కైవల్యారెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మయ్యనాయుడు, ఎన్డీసీసీ మాజీ చైర్మన్ మెట్టుకూరు ధనుంజయరెడ్డి, తాళ్లూరి గిరినాయుడు, ఆనం రంగమయూర్‌రెడ్డి, ఏఎంసీ మాజీ చైర్మన్ ఇందూరు వెంకటరమణారెడ్డి, ఎంపీపీ కేతా వేణుగోపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకటరమణమ్మ తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలంలోని కరటంపాడు, బి.చిరువెళ్ల గ్రామాల్లో సోమవారం టీడీపీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గూటూరు మురళీకన్నబాబు టీడీపీ నేతలతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు పెంచలరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు గార్లపాటి వేణుగోపాల్‌నాయుడు, మాజీ సర్పంచి పఠాన్ సాబ్జాన్ పాల్గొన్నారు.

ఉదయగిరి రూరల్ : సోమవారం ఉదయగిరిలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ టీడీపీ నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం సీఎం చంద్రబాబు చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, టీడీపీ నాయకులు మన్నేటి వెంకటరెడ్డి, బయ్యన్న, రియాజ్, బొజ్జా నరసింహులు, నల్లిపోగు రాజా, ఓబులరెడ్డి, నరసింహ తదితరులు పాల్గొన్నారు. అనంతరం దుత్తలూరు ఏసీ కాలనీలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పింఛన్ నగదును లబ్ధిదారులకు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, జెడ్పీ సీఈవో కన్నమనాయుడు, నాయకులు పేలపూడి వెంకటరత్నం, మల్లంపాటి గురవయ్యనాయుడు, శ్రీకుర్తి రవీంద్రబాబు, చీదర్ల మల్లికార్జున, ఉండేల గురవారెడ్డి, కాకర్ల మధు, చల్లా ప్రసాద్ పాల్గొన్నారు.

అల్లూరు : రాష్ట్రమంతా పింఛన్ల పండుగ వాతావరణం నెలకొందని కావలి ఎమ్మెల్యే కావ్య కృష్ణారెడ్డి అన్నారు. అల్లూరు నగర పంచాయతీ పరిధిలోని చెలికసంఘం గిరిజన కాలనీలో సోమవారం పింఛన్ల పంపిణీని ఆయన చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు బీద గిరిధర్, మాలేపాటి సుబ్బానాయుడు, బండి అమర్‌రెడ్డి, ఎంపీడీవో జ్యోతి, డీటీ నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

● నగర పంచాయతీ కమిషనరు ఏరీ!?

ఎమ్మెల్యే కావ్య పర్యటనకు నగర పంచాయతీ కమిషనరు హాజరుకాకపోవడంతో సచివాలయ సిబ్బందిని కమిషనరు ఎక్కడ..? అంటూ ఆయన ప్రశ్నించారు. సమాచారం అందుకున్న కమిషనరు హుటాహుటిన తరలి వచ్చారు. అనంతరం స్థానిక ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు ఎమ్మెల్యే చాక్లెట్లు, పుస్తకాలు పంపిణీ చేశారు.

కావలి : పట్టణంలోని 5, 10, 15, 25,40 వార్డుల్లో సోమవారం ఉదయం పేదలకు పింఛన్ల పంపిణీ జరిగింది. కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి, ఆర్డీవో శీనానాయక్, డీఎస్పీ వెంకటరమణ, మున్సిపల్ కమిషనర్ జీ. శ్రావణ్‌కుమార్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. పట్టణంలోని 40 వార్డులో పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కూటమి నాయకులతో కలిసి సచివాలయ సిబ్బంది చేపట్టారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు గుత్తికొండ కిషోర్‌బాబు, పోతుగంటి అలేఖ్య, మలిశెట్టి వెంకటేశ్వర్లు, జీ. రాయకుమార్‌చౌదరి, బీజేపీ నేతలు జీ. భరత్‌కుమార్, కే, బ్రహ్మానందం జనసేన నేత పొబ్బాసాయి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

కావలి రూరల్ : మండలంలోని గౌరవరం దళితవాడలో సోమవారం సర్పంచి దేవరపల్లి రాధిక అధ్యక్షతన ఎన్డీఏ కూటమి నాయకులు పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి మాట్లాడారు. అనంతరం కేక్ కట్ చేసి, చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. ఏపీ స్టేట్ పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ మెట్టుకూరు చిరంజీవిరెడ్డి కలిగిరిలో జరిగిన పెన్షన్ పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో బిజ్జం కృష్ణారెడ్డి, బీఏవీ రామారావు, చీమల తాతయ్య, కట్టా వెంకటేశ్వర్లు, లెక్కల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

కందుకూరు : నియోజకవర్గ ప్రజలందరికీ ఈ ఐదేళ్లు సేవకుడిలా పనిచేస్తానని కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. కందుకూరులో సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలుత పట్టణంలోని కోటకట్టవీధిలో పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం వివిధ ప్రాంతాల్లో పింఛన్లు అందచేశారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేవీ కృష్ణారెడ్డి, టీడీపీ నేతలు దామా మల్లేశ్వరరావు, నార్నె రోశయ్య, పిడికిటి వెంకటేశ్వర్లు, సయ్యద్ అహ్మద్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వలేటివారిపాలెం : మండలంలోని బడేవారిపాలెంలో సోమవారం కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. వేకువ జామునే లబ్ధిదారుల ఇళ్ల వద్దకు వెళ్లి వారిని నిద్రలేపి పింఛన్లు అందజేశారు. మండలంలోని 6,688 మంది లబ్ధిదారులకు రూ 4,44,52,000 నగదును అందజేశారు. చెర్లోపాలెంలో సీఎం, ఎమ్మెల్యే ఫ్లెక్సీలకు లబ్ధిదారులు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు మాదాల లక్ష్మీరసింహం, పొడపాటి నరసింహం, ఇంటూరి రంగారావు, కాకుమాను హర్ష, వలేటి మధుసూదన్‌రావు, వీరమోసు అంజయ్య, కాకుమాను అంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

కొండాపురం : మండలంలో సోమవారం పింఛన్ల పంపిణీ 93 శాతం పూర్తయిందని అధికారులు తెలిపారు. 13 సచివాలయాల పరిధిలో అన్నిరకాల పింఛన్ల కలిపి మొత్తం 5,485 ఉండగా 5,056 మంది లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఉదయం 6 గంటల నుంచే పంపిణీని ప్రారంభించారు. మండల టీడీపీ కన్వీనర్ ఎమ్.ఓంకారం పలు గ్రామాల్లో పర్యటించి పంపిణీలో పాల్గొన్నారు. గొట్టిగుండాలలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు. కార్యక్రమాల్లో అన్ని గ్రామాల టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

బిట్రగుంట : బోగోలు మండలం కోవూరుపల్లి దళిత కాలనీ, బేతనీపేట చారు. తదుపరి ఎమ్మెల్యే బీజేపీ నాయకులు కందుకూరి సత్యన్నారాయణ, సీవీ సత్యం, జీ. భరత్ కుమార్, జనసేన నాయకుడు సిద్దుతో కలసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డీఎల్‌డీవో విజయ్‌కుమార్, టీడీపీ నేతలు ఆవుల రామక్రిష్ణ, గుంటుపల్లి రాజ్‌కుమార్ చౌదరి, కండ్లగుంట మధుబాబు నాయుడు తదితరులు పాల్గొన్నారు.

జలదంకి : మండలంలోని 17పంచాయతీల్లో సోమవారం పింఛన్ల పండుగ కనిపించింది. పింఛన్ల పంపిణీలో కూటమి నాయకులతోపాటు ఎంపీపీ గోచిపాతల వెంకటరమణయ్య, మాజీ జడ్పీటీసీ సభ్యులు వంటేరు జయచంద్రారెడ్డి, నాయకులు యనమల శ్రీనివాసులు, కూటమి నాయకులు పీ మధురెడ్డి, పూనూరు భాస్కర్‌రెడ్డి, తల్లపనేని మధుసూదనరావు, చేవూరి జనార్ధన్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

లింగసముద్రం : మండలంలోని మొగిలిచెర్లలో సోమవారం ఉదయం ఆరుగంటలకు టీడీపీ మండల అధ్యక్షుడు వేముల గోపాలరావు వృద్ధులకు పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం గ్రామంలో టీడీపీ నాయకులు గొర్రెపాటి సాంబయ్య ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. మండలంలోని వివిధ గ్రామాల్లో టీడీపీ నేతలు పింఛన్లు పంపిణీ చేశారు. కాగా పెదపవని గ్రామంలో టీడీపీ శ్రేణులు చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో గొర్రెపాటి సాంబయ్య, గనిపినేని నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

గుడ్లూరు : మండలంలో కొత్త పింఛన్లను సోమవారం పండుగ వాతావరణంలో పంపిణీ చేశారు. కందుకూరు ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు గుడ్లూరు ఎస్సీ కాలనీలో వృద్ధులకు, దివ్యాంగులకు పింఛన్లు అందచేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నేతలు జనిగర్ల నాగరాజు, పువ్వాడి వేణుగోపాల్, మేకపోతుల రాఘవయ్య, రావూరి వేణు, ఉన్నం వెంకటేశ్వర్లు, చల్లా వీరరాఘవులు, మద్దసాని కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

ఉలవపాడు : స్థానిక ఒరిగిచేను సంఘం ఎస్టీ కాలనీలో లబ్ధిదారులకు సోమవారం పెరిగిన పింఛన్లను ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు అందచేశారు. తొలుత అంబేద్కర్ విగ్రహానికి ఇంటూరి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో సర్పంచి నాగలక్ష్మి, తహసీల్దార్ చంద్రారెడ్డి, ఎంపీడీవో విజయ, పంచాయతీ కార్యదర్శి విజయమ్మ, కూటమి నేత రాచగల్లు సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

కలిగిరి : ఎన్టీఆర్ భరోసా పింఛన్లతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఉదయగిరి ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పేర్కొన్నారు. మండలంలోని నాగిరెడ్డిపాలెం సెంటర్లో సోమవారం పింఛన్ల పంపిణీలో ఆయన పాల్గొన్నా గ్రామాల్లో సోమవారం జరిగిన పింఛన్ల పంపిణీలో కావలి ఎమ్మెల్యే కావ్య క్రిష్ణారెడ్డి పాల్గొన్నారు. అనంతరం స్థానిక అంగన్‌వాడీ కేంద్రాన్ని సందర్శించి పౌష్టికాహారం సక్రమంగా అందుతుందా అని ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో తహసీల్దారు వెంకటరత్నం, ఎంపీడీవో జమమీ ఉల్లా,కూటమి నేతలు మాలేపాటి నాగేశ్వరావు, నూకసాని శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

సంగం : సీఎం చంద్రబాబు పేదల పక్షపాతి అని దేవదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం ఆయన సిద్దీపురం, సంగంలో పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. తొలిసారి నియోజకవర్గానికి వచ్చిన ఆయనకు ఎన్డీఏ కూటమి నాయకులు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పర్యటనలకు వచ్చే తనకు ఇప్పటినుంచి నాయకులు శాలువాలు, పూలమాలలు తేవద్దని ఆనం కోరారు. కార్యక్రమంలో ఆర్డీవో మధులత, డీఆర్‌డీఏ పీడీ సాంబశివారెడ్డి, గిరినాయుడు, శ్రీనివాసులు యాదవ్, కె రవీంద్రరెడ్డి, కె కరుణాకర్‌రెడ్డి, ఆనం ప్రసాద్‌రెడ్డి, సూరా శ్రీనివాసులురెడ్డి, చంద్రశేఖరయ్య పాల్గొన్నారు.

ఏఎస్ పేట: పేటలో పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పాల్గొన్నారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కొమ్మి లక్ష్మినాయుడు, కొమ్మి ప్రదీప్ నాయుడు, ఆనం రంగమయూర్ రెడ్డి, నరసింహారెడ్డి, షేక్ జిలాని బాషా, షేక్ షబ్బీర్, ఖాదర్ బాషా, హరి, అక్బర్ పాల్గొన్నారు.

వింజమూరు: గుండెమడకలలో సోమవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామస్థులు ఎమ్మెల్యేను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన హైస్కూల్‌ను సందర్శించారు. కార్యక్రమంలో టీడీపీ నేతలు గొంగటి రఘునాథ్‌రెడ్డి, మాజీ కన్వీనర్ గూడా నర్సారెడ్డి, జిల్లా నాయకులు గణపన్ సుదర్శన్‌రెడ్డి, చల్ల వెంకటేశ్వర్లు, అంకినపల్లి ఓబుల్‌రెడ్డి, గాలి నరసప్పనాయుడు, రామ్మోహన్‌నాయుడు పాల్గొన్నారు.

వరికుంటపాడు: స్థానిక ఎస్సీ కాలనీలో సోమవారం ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు సీఎం, డిప్యూటీ సీఎంల చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కంభం విజయరామిరెడ్డి, నాయకులు చంద్ర మధుసూదనరావు, సుంకర అంజనాద్రి, సుంకర వెంకటాద్రి, పేరం సుధాకర్‌రెడ్డి, గుర్రం గోపి, తెల్లగొర్ల వెంకటయ్య, యరగూటి మాలకొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.


ఆత్మకూరు : పింఛన్ నగదు పంపిణీ చేస్తున్న మంత్రి ఆనం


ఉదయగిరిలో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే కాకర్ల సురేష్


వరికుంటపాడులో పెన్షన్ అందిస్తూ...


జలదంకి : బ్రాహ్మణక్రాకలో సామాజిక పింఛను అందచేస్తున్న వంటేరు జయచంద్రారెడ్డి


కలువాయిలో పింఛను అందజేస్తున్న అధికారులు, నాయకులు

కలువాయి: మండలంలోని అన్ని గ్రామాల్లో సోమవారం సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేశారు. సీఎం చంద్రబాబు నాయుడు చిత్రపటానికి అన్ని గ్రామాల్లో ప్రజలు పాలభిషేకం చేశారు. కార్యక్రమంలో గోనుగుంట వెంకటేశ్వర్లు నాయుడు, చల్లా రఘురామిరెడ్డి, గడ్డం కిషోర్‌రెడ్డి, పీర్ల సోమయ్య యాదవ్, జగదల్ నాయుడు, ఎంపీడీవో ప్రభాకర్ పాల్గొన్నారు.

సీతారామపురం: గ్రామంలో ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పార్టీ నాయకులు, సచివాలయ సిబ్బందితో కలిసి పింఛన్ నగదును అందజేశారు. కార్యక్రమంలో జనసేన ఇన్‌చార్జ్ భోగినేని కాశిరావు కంభం విజయరామిరెడ్డి, అధికారులు, సర్పంచ్ భాగ్యకుమారి, ఎంపీటీసీ తమ్మిశెట్టి వెంకటసుబ్బమ్మ, దేవర వెంకటేశ్వర్లు పాల్గొనారు.

అనంతసాగరం : మండలంలోని సోమశిల, అనంతసాగరం, గౌరవరం గ్రామాల్లో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. కార్యక్రమంలో నాయకులు మునగపాటి సునీత, చంద్ర రాజయ్యనాయుడు, శాకమూరి వెంకటేశ్వర్లు, సుబ్బారాయుడు, కాసా సుబ్బారెడ్డి, చల్లా నర్సారెడ్డి, గూడూరు శ్రీక్రాంత్‌రెడ్డి,ఆర్ సుజాతమ్మ పాల్గొన్నారు.

మర్రిపాడు: మండలంలోని పల్లవోలు, తిక్కవరం, మర్రిపాడు, డీసీపల్లి గ్రామాల్లో సోమవారం రాష్ట్ర మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పింఛన్లు పంపిణీ చేశారు. అనంతరం ఆర్టీసీ బస్సు కోసం చుంచులూరు విద్యార్థులు మంత్రికి వినతిపత్రాన్ని అందజేశారు.

ఐటీఐ ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

సంగం, జూలై 1: స్థానిక ఐటీఐ కళాశాలలో 2024-25 విద్యా సంవత్సరానికి ఖాళీగా ఉన్న ఫిట్టర్ గ్రూప్‌లో చేరదలచుకున్న వారు 24వ తేదీలోపు దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఏడుకొండలు సోమవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు.

ఉదయగిరిలో 38.6 మిల్లీమీటర్ల వర్షం

ఉదయగిరి, జూలై 1: నియోజకవర్గంలో ఆదివారం రాత్రి కురిసిన వర్షం 38.6మిల్లీమీటర్లుగా నమోదైనట్లు అధికారులు తెలిపారు.

వైభవంగా సీతారాముల కల్యాణం

వరికుంటపాడు, జూలై 1: విరువూరు మారుతినగర్‌లో సీతారాముల కల్యాణంను నిర్వహించారు. ముడియాల ఆంజేయరెడ్డి, సుజాత దంపతుల ఆధ్వర్యంలో గ్రామోత్సవం నిర్వహించారు.

బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమం తనిఖీ

ఉదయగిరి రూరల్, జూలై 1: గండిపాళెం, గుడినరవ, గానుగపెంటపల్లి గ్రామాల్లో జరుగుతున్న బీసీజీ వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని సోమవారం గండిపాళెం పీహెచ్‌సీ హెచ్‌ఈ కలసపాటి వెంకటసుబ్బయ్య, టీబీ సూపర్‌వైజర్ భోగ్యం వెంకటేశ్వర్లు తనిఖీ చేశారు.

రెండువర్గాల మధ్య ఘర్షణ

ఉదయగిరి రూరల్, జూలై 1: స్థానిక ఆర్‌అండ్‌బీ అతిథిగృహం వద్ద టీడీపీలోని రెండువర్గాల మధ్య మాటమాట పెరిగి వివాదానికి దారితీసింది. అనంతరం బస్టాండ్ సెంటర్‌లో రెండువర్గాలకు చెందిన కొందరు వ్యక్తులు ఘర్షణకు దిగారు. సీఐ వేల్పుల గిరిబాబు, ఎస్‌ఐ ఇంద్రసేనారెడ్డి రంగప్రవేశం చేసి ఇరువర్గాలను సర్దుబాటు చేసి పంపడంతో వివాదం సద్దుమణిగింది. అంతకుముందు ఎమ్మెల్యే కాకర్ల సురేష్ పట్టణంలోని ఎస్సీ కాలనీలో నాయకులతో కలిసి లబ్ధిదారులకు పింఛన్ నగదు పంపిణీ చేసి వెళ్లారు.

కాలం బుజ్జిరెడ్డి కుటుంబానికి మంత్రి పరామర్శ

సంగం, జూలై 1: మండలకేంద్రంలోని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలం బుజ్జిరెడ్డి కుటుంబాన్ని సోమవారం మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పరామర్శించారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

చేజర్ల, జూలై 1: రాష్ట్రంలో పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి తెలిపారు. సోమవారం మండలంలోని పెరుమాళ్లపాడు ఆనం గార్డెన్‌లో మంత్రి విలేకరులతో మాట్లాడారు. పేద ప్రజలకు సామాజిక భద్రత కల్పించేందుకు ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా పింఛన్ల పెంపు నిర్ణయం తీసుకుందన్నారు. రాష్ట్రంలో 65లక్షల మందికి రూ.4,400 కోట్ల రూపాయలు పింఛన్ నగదును ప్రభుత్వం పంపిణీ చేసేందుకు చర్యలు తీసుకుందన్నారు. ఉదయం 6గంటల నుండి పింఛన్ల పంపిణీ ప్రారంభమై సాయంత్రానికల్లా 90శాతంపైగా పూర్తయ్యిందని మంగళవారానికి నూటికి నూరుశాతం పూర్తవుతుందన్నారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు, జిల్లా సీఈవో కన్నమనాయుడు, ఆత్మకూరు ఆర్డీవో మధులత తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఎడ్ల బండలాగుడు పోటీలు

వరికుంటపాడు, జూలై 1: కాకొల్లువారిపల్లి అంకాళపరమేశ్వరి జాతరలో భాగంగా సోమవారం నిర్వహించిన ఎద్దుల బండలాగుడు పోటీలు ఆకట్టుకున్నాయి. పోటీల్లో కడప జిల్లా పోతిరెడ్డిపల్లికి చెందిన సూరారెడ్డి ఎద్దులు ప్రథమ స్థానంలో నిలిచాయి. వీరికి మాజీమంత్రి మాదాల జానకిరాములు, యర్రా పెద్దశివరామయ్య జ్ఞాపకార్థం యర్రా చిన్నబ్రహ్మయ్య కుటుంబీకులు రూ.30వేలు ప్రోత్సాహక నగదు అందజేశారు. ద్వితీయస్థానంలో నిలిచిన అదే జిల్లా గోసురాయిపల్లికి చెందిన వెంకట రామిరెడ్డికి గొడుగులూరి పెద్దలక్ష్మయ్యకు గొడుగులూరి నరసింహనాయుడు జ్ఞాపకార్థం గొడుగులూరి చిరంజీవి రూ.20వేలు అందజేశారు. తృతీయ స్థానంలో నిలిచిన అదే జిల్లా పెద్దచ్చిపా డుకు చెందిన శివప్రసాద్‌రెడ్డి, వెంకటేశ్వరశర్మ ఎద్దు లకు బత్తుల పెద్దతిమ్మయ్య జ్ఞాపకార్థం ఆయన కుమారుడు ప్రవీణ్, హైమ దంపతులు రూ.5వేలు అందజేసి అభినందనలు తెలిపారు.


విజేతలకు నగదును అందజేస్తున్న యర్రా చిన్నబ్రహ్మయ్య కుటుంబీకులు

విత్తన దుకాణాల తనిఖీ

ఆత్మకూరు, జూలై 1: పట్టణంలోని విత్తన దుకాణాలను సోమ వారం ఆత్మకూరు ఇన్‌చార్జ్ ఏడీఏ చెన్నారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. నిల్వలు, స్టాకు రిజిష్టర్లు, బిల్లు పుస్తకాలను పరిశీలించారు. ఆయన వెంట ఆత్మకూరు, మర్రిపాడు వ్యవసాయ అధికారులు కిషోర్‌బాబు, రామ్మోహన్ పాల్గొన్నారు.


రికార్డులను పరిశీలిస్తున్న ఆత్మకూరు ఇన్‌చార్జ్ ఏడీఏ చెన్నారెడ్డి

నేడు అధికారులతో మంత్రి ఆనం సమీక్ష

ఆత్మకూరు, జూలై 1: స్థానిక ఆర్డీవో కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పంచాయతీరాజ్, ఇరిగేషన్, ఆర్‌అండ్‌బీ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించనున్నట్లు సోమవారం మంత్రి క్యాంపు కార్యాలయం నుంచి ప్రకటన విడుదల చేశారు.

లింగసముద్రం ఎంపీడీవోగా కట్టా శ్రీనివాసులు

లింగసముద్రం : స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న కట్టా శ్రీనివాసులును ఇన్‌చార్జి ఎంపీడీవోగా జిల్లా ఉన్నతాధికారులు నియమించారు.ఈ మేరకు జడ్పీ సీఈవో నుంచి సోమవారం ఉదయం ఉత్తర్వులు రాగా, ఆయన వెంటనే విధుల్లో చేరారు.

ఆక్రమణలు తొలగించాలని వినతి

లింగసముద్రం : మండలంలోని పెంట్రాల పంచాయతీకి చెందిన గ్రేజింగ్ భూముల్లోని ఆక్రమణలను తొలగించాలని మాజీ సర్పంచి కిలారి కొండయ్య, టీడీపీ నాయకులు గోగుల మోహన్‌రావు, సీహెచ్ రమేష్, డి మధుసూదనరావు తదితరులు తహసీల్దార్ జీ శ్రీచరణను కోరారు. సోమవారం తహసీల్దార్ కార్యాలయంలో జరిగిన ప్రజా విజ్ఞప్తుల దినంలో తహసీల్దార్‌కు వారు వినతిపత్రం అందచేశారు.

మీ ఆగడాలు ఇక సాగవు బ్రదర్.. !

బిట్రగుంట : అన్నీ రోజులు మావే అని ఎగిరి పడకూడదు... కాలం మారింది... ఇక మీ ఆగడాలు ఆపాలి... మీరే కాదు, నేను పూరామాస్ బ్రదర్... అని ఈవోపీఆర్డీ శ్రీదేవి ఓ నేతను ఉద్దేశించి అనడం సంచలనంగా మారింది. బోగోలులోని బేతనీపేట వద్ద వైసీపీ మండల కన్వీనర్ వీర రఘు, తదితరులు నిర్మించుకున్న కట్టడాలను తొలగించాలని ఇదివరకే వారికి ఆమె తన సిబ్బంది ద్వారా తెలిపారు. తొలగించకపోవడంతో సోమవారం ఆమె దగ్గరుండి తొలగింపు చేపట్టారు. దీంతో వారి ఇరువురి మధ్య వాగ్వాదం జరిగింది.ఈ సందర్భంగా ఆమె పైవిధంగా అన్నారు.

వైభవంగా మహా శివలింగార్చన

కావలిటౌన్ : స్థానిక ముసునూరు హనుమత్ క్షేత్రంలో సోమవారం కోటి మృత్తిక మహా శివలింగార్చన వైభవంగా జరిగింది. ప్రసన్న వేంకటేశ్వర భజన మండలి, హనుమత్ క్షేత్ర ఆలయ కమిటీ సంయుక్త ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఇందులో భాగంగా ఉదయం మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏకాదశ రుద్రహోమం జరిగాయి. కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ అమరా విజయలక్ష్మి ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి

కావలి : బోగోలు మండలం కోవూరుపల్లి చెరువును ఆక్రమించి విక్రయించిన వారిపైనా, అందుకు సహకరించిన అధికారులపైనా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని దళిత సంఘర్షణ సమితి జిల్లా అధ్యక్షుడు ఎస్. మల్లి తెలిపారు. ఆర్డీవో కార్యాలయంలో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికలో ఆర్డీవో శీనానాయక్‌కు ఆయన వినతిపత్రం అందచేశారు. అనంతరం మాట్లాడుతూ బోగోలు మండలంలోని సీజేఎఫ్ఎస్ భూముల్లో కూడా రియల్టర్లు లేఅవుట్‌లు వేశారని, వీటన్నిటిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలని కోరారు.

ట్రైసైకిళ్లు, వినికిడి యంత్రాల పంపిణీ

కందుకూరు, జూలై 1: సక్షమ్ కందుకూరు శాఖ ఆధ్వర్యంలో దివ్యాంగులకు బ్యాటరీ ట్రైసైకిళ్లు, వీల్‌చైర్స్, ట్రై సైకిళ్లు, వినికిడి యంత్రాలను సోమవారం ఉచితంగా అందజేశారు. సీఆర్‌సీ,అనెన్కో ద్వారా అర్హులైన దివ్యాంగులకు వీటిని అందజేశారు. ఈ కార్యక్రమంలో సక్షమ్ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు చెన్నా రామాంజనేయులు, ఏరియా హాస్పటల్ మాజీ చైర్మన్ పిడికిటి వెంకటేశ్వర్లు, డాక్టరు తన్నీరు మల్లికార్జున, చక్కా కేశవ, అల్లూరయ్య, సురేష్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లకు సన్మానం

కందుకూరు, జూలై 1: అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం వాసవీ క్లబ్ లెజెండ్స్, వాసవీ వనితాక్లబ్‌ల ఆధ్వర్యంలో పలువురు డాక్టర్లను సత్కరించారు.స్థానిక హరిణి వైద్యశాల డాక్టరు తన్నీరు మల్లికార్జున, న్యూ లైఫ్ హాస్పటల్ డాక్టరు కోటపాటి అనిల్‌కుమార్‌లను ఘనంగా సత్కరించి మొక్కలను బహూకరించారు. ఈ సందర్భంగా పేషెంట్లకు, సిబ్బందికి బిస్కెట్లు అందించారు. కార్యక్రమంలో వాసవీక్లబ్ ప్రతినిధులు రవ్వా శ్రీనివాసులు, ఇన్నమూరి శ్రీనివాసులు, చీదెళ్ల కృష్ణ, కొత్తూరి నటరాజకుమారి, నారాయణ సుకన్య, పేరూరి లలిత, గుర్రం మంజుల కుమారి తదితరులు పాల్గొన్నారు.

కావలిటౌన్ : డాక్టర్స్‌డే పురస్కరించుకుని సోమవారం రిటైర్డు డీఎంహెచ్‌వో డాక్టర్ లక్ష్మీనరసారెడ్డిని పలువురు సత్కరించారు. స్థానిక కోఆపరేటివ్ కాలనీలోని డాక్టర్ క్లినిక్‌లో ఈ కార్యక్రమం జరిగింది. కార్యక్రమంలో రెడ్‌క్రాస్ కావలి చైర్మన్ రవిప్రకాష్, హరినారపరెడ్డి, ఓరుగంటి వెంకటేశ్వర్లు, రోటరీ ప్రతినిధులు గోపికృష్ణ, వెంకటసుబ్బయ్య, పీవీఎస్ ప్రసాద్, రాజశేఖర్ పాల్గొన్నారు. పసుపులేటి సుధాకర్, సుగుణమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో డాక్టర్ ప్రభాకర్‌నాయడును సన్మానించారు. సంఘం అధ్యక్షుడు రమణయ్య, ఖాదర్‌బాష తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయులే జాతి నిర్దేశకులు

కందుకూరు : ఉపాధ్యాయులే జాతి నిర్దేశకులని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు పేర్కొన్నారు. స్థానిక జడ్పీ బాలుర ఉన్నత పాఠశాలలో పనిచేస్తూ ఉద్యోగ విరమణ చేసిన దామా లక్ష్మీనారాయణ దంపతులను సోమవారం ఘనంగా సత్కరించి వీడ్కోలు పలికారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న నాగేశ్వరరావు మాట్లాడుతూ వేలమంది జీవితాలను ఉన్నతంగా తీర్చిదిద్దగలిగే అవకాశం ఒక్క ఉపాధ్యాయుడికే సొంతమన్నారు. కార్యక్రమంలో డిప్యూటీ ఈఓ ప్రసాదరావు, ఎంఈవో సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఆర్టీసీ ఆర్‌ఎంకు స్వాగతం

కావలిటౌన్ : నెల్లూరు రీజియన్ ఆర్టీసీ ఆర్‌ఎంగా నియమితులైన విజయరత్నంకు కావలి డిపోలో సోమవారం స్వాగతం పలికారు. విజయరత్నం విజయవాడ నుంచి నెల్లూరులో బాధ్యతలు స్వీకరించేందుకు వెళుతూ మార్గమధ్యంలో కావలిలో ఆగారు. డిపో వద్ద డీఎం రాపూరు శ్రీనివాసులు, అధికారులు పుష్పగుచ్ఛం అందించి స్వాగతం పలికారు. కార్యక్రమంలో సీనియర్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ రామకృష్ణ, కార్గో సూపర్‌వైజర్ రవిప్రకాష్, కంట్రోలర్ జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

సమదుస్తుల అందజేత

కావలిటౌన్ : ప్రభుత్వ ఏరియా వైద్యశాల వైద్యాధికారి డాక్టర్ కర్నాటి రోహిత్ తల్లి అనురాధ జయంతిని పురస్కరించుకుని సోమవారం సిబ్బందికి సమదుస్తులు అందచేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ పద్మావతి, కంటి వైద్యులు డాక్టర్ ప్రమీల పాల్గొని 75మంది ఆసుపత్రి సిబ్బందికి సమదుస్తులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రోహిత్ సతీమణి డాక్టర్ నాగభవాని తదితరులు పాల్గొన్నారు.

మౌలిక వసతుల కల్పనలో అగ్రగామిగా 'ప్రకాశం'

కందుకూరు : మౌలిక వసతుల కల్పనలో అగ్రగామిగా ఉండాలన్న లక్ష్యంతో తాము కాలేజీని నిర్వహిస్తున్నామని ప్రకాశం ఇంజనీరింగ్ కాలేజీ కరస్పాండెంట్ కంచర్ల రామయ్య పేర్కొన్నారు. సోమవారం కళాశాలలో తొలిసంవత్సరం డిప్లమో తరగతుల ప్రారంభోత్సవంలో ఆయన పాల్గొని, మాట్లాడారు కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టరు సిహెచ్ రవికుమార్, డిప్లమో ఇన్‌చార్జి సులోచన, గురుశేష, డీ కొండలరావు తదితరులు పాల్గొన్నారు.

బాబు పాలనలో ఏపీకి మంచి రోజులు: సోమిరెడ్డి



మనుబోలు : మడమనూరులో లబ్ధిదారులకు పింఛన్ పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి



బుచ్చిరెడ్డిపాళెం: ఖాజానగర్‌లో దివ్యాంగుడితో మాట్లాడుతున్న ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి

వెంకటాచలం, జూలై 1: ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడి పాలనలో ఏపీకి మళ్లీ మంచి రోజులు వచ్చాయని సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి అన్నారు. మండలంలోని గొలగమూడి, తిక్కవరప్పాడు, సర్వేపల్లి, ఇడిమేపల్లి, ఈదగాలి గ్రామాల్లో సోమవారం ఆయన ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అనంతరం టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులతోపాటు సచివాలయ సిబ్బందితో కలిసి ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాజాయాదవ్, బొమ్మి సురేంద్ర, నాగేంద్రప్రసాద్, రాధాకృష్ణమనాయుడు, సురేష్‌నాయుడు, నాగార్జున్‌రెడ్డి, పాల్గొన్నారు.

పింఛన్ల పంపిణీని పర్యవేక్షించిన కలెక్టర్

మండలంలోని కనుపూరు గ్రామంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ పర్యవేక్షించారు. ఇంటింటికీ వెళ్లి పింఛన్ల పంపిణీ పర్యవేక్షించి తగు సూచనలు చేశారు. ఆయన వెంట ఎంపీడీవో ముజీబున్నీసా తదితరులున్నారు.

గ్రామాల్లో పండుగలా పింఛన్ల పంపిణీ

మండలంలోని అన్నిగ్రామాల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ కార్యక్రమం సోమవారం ఉదయం ప్రారంభమైంది. అనికేపల్లి పంచాయతీలో టీడీపీ మండలాధ్యక్షుడు గుమ్మడి రాజాయాదవ్, నిడిగుంటపాళెంలో బీజేపీ మండలాధ్యక్షుడు కుంచి శ్రీనివాసులు యాదవ్, చెముడుగుంటలో టీడీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కుంకాల దశరథ నాగేంద్రప్రసాద్, కసుమూరులో బీజేపీ జిల్లా కార్యదర్శి అల్లూరు ప్రసాద్‌నాయుడు, గూడ్లూరువారిపాళెంలో తెలుగురైతు జిల్లా అధికార ప్రతినిధి ఈపూరు సుబ్బారెడ్డి, రామదాసుకండ్రిగలో మాజీ ఎంపీటీసీ సభ్యుడు చాట్ల వెంకటసుబ్బయ్య, చవటపాళెంలో సీనియర్ నాయకుడు మేదరమెట్ల కోదండయ్యనాయుడు, ఈదగాలిలో టీడీపీ మండల ఉపాధ్యక్షుడు చల్లా నాగార్జున్‌రెడ్డి, పాలిచెర్లపాడులో టీడీపీ మండల ప్రధాన కార్యదర్శి వల్లూరు రమేష్‌నాయుడు, జోసఫ్‌పేటలో శ్రీకాంత్‌రెడ్డి ఇలా అన్ని గ్రామాల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పింఛన్లు పంపిణీ చేశారు.

దేగపూడి-బండేపల్లి కాలువ పూర్తిచేస్తా : సోమిరెడ్డి

మనుబోలు: దేగపూడి-బండేపల్లి కాలువ పూర్తిచేసే బాధ్యత తనదేనంటూ ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి స్పష్టంచేశారు. మండలంలోని మడమనూరు, అక్కంపేట, వీరంపల్లి పంచాయతీల్లో సోమవారం ఆయన పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గడిచిన ఐదేళ్లలో కాలువను పూర్తిచేయకుండా మాజీ ఎమ్మెల్యే కాకాణి అడ్డుపడ్డారన్నారు. ఈకార్యక్రమంలో టీడీపీ మండలాధ్యక్షుడు గాలి రామకృష్ణారెడ్డి, పి రామకృష్ణయ్య, మధునాయుడు, మస్తాన్‌నాయుడు, కృష్ణమనాయుడు తదితరులు పాల్గొన్నారు. కాగా, మండలంలోని కాగితాలపూరు గ్రామంలో సోమవారం ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడి చిత్రపటానికి గ్రామ టీడీపీ నాయకులు పాలాభిషేకం చేశారు.

తోటపల్లిగూడూరు: మండలంలోని నరుకూరు, సౌత్ ఆములూరు, వీలుకానిపల్లి, వెంకన్నపాలెం, కొత్తపాలెం, కోడూరు, వరిగొండ, తదితర గ్రామాల్లో సోమవారం టీడీపీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి సచివాలయం సిబ్బంది, గ్రామ టీడీపీ నాయకులతో కలిసి పింఛన్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు సన్నారెడ్డి సురేష్‌రెడ్డి, వల్లభరెడ్డి పార్థసారధి, గోపిరెడ్డి వెంకటేశ్వర్లు, చేవూరు శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు.

ముత్తుకూరు: మండలంలో బ్రహ్మదేవి, కప్పలదొరువు, పంటపాలెం గ్రామాల్లో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో టీడీపీ సర్వేపల్లి నియోజకవర్గ సమన్వయకర్త సోమిరెడ్డి రాజగోపాల్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి పింఛన్లు అందజేశారు. బ్రహ్మదేవి, పంటపాలెంలో సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల అధ్యక్షుడు పల్లంరెడ్డి రామ్మోహన్‌రెడ్డి, కార్యదర్శి నీలం మల్లికార్జున యాదవ్, తెలుగు యువత కార్యదర్శి యదనపర్తి శ్యాంరెడ్డి, అక్కయ్యగారి ఏడు కొండలు, శంకర్ పాల్గొన్నారు

పొదలకూరు: మండలంలోని సూరాయపాలెం, విరువూరు, మహమ్మదాపురం, తాటిపర్తి, రత్నగిరి, తోడేరు గ్రామాల్లో సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి కోడలు శృతిరెడ్డి, సచివాయ అధికారులు, స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి తిరిగి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు తలచీరు మస్తాన్‌బాబు, పట్టణా ధ్యక్షుడు మల్లికార్జున్‌నాయుడు, జమీర్, ఆదాల సుగుణమ్మ, కూటమి నాయకులు పాల్గొన్నారు. పొదలకూరు టీడీపీ సీనియర్ నాయకుడు పులి పాటి వెంకటరత్నం నాయుడు ఆధ్వర్యంలో వృద్ధులు, వికలాంగులు, వితం తువులు చంద్రబాబునాయుడి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. అలాగే పట్టణంలోని శ్రీపొట్టిశ్రీరాములు విగ్రహం వద్ద ఆర్యవైశ్య నాయకుల ఆధ్వర్యంలో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం నిర్వహించారు.

అవ్వాతాతల్లో ఆనందం చూశాం : ప్రశాంతిరెడ్డి

కోవూరు: పింఛన్లు అందుకున్న అవ్వ తాతల్లో ఆనందం చూశాం అని ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి అన్నారు. పోతిరెడ్డిపాళెంలో సోమవారం ప్రశాంతిరెడ్డి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకరరెడ్డితో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ హామీలన్నింటినీ రాబోయే కాలంలో నెరవేరుస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు తిరుమూరు అశోక్‌రెడ్డి, వాణి, నాగరాజు పాల్గొనగా, నేతాజీ నగర్‌లో జరిగిన కార్యక్రమంలో టీడీపీ నాయకులు చేజర్ల వెంకటేశ్వర్లురెడ్డి, ఇంతా మల్లారెడ్డి, జెట్టి రాజగోపాలరెడ్డి, సూరిశెట్టి శ్రీనివాసులు, తదితరులు పాల్గొన్నారు. ఈసందర్భంగా చంద్రబాబు నాయుడు, పవన్‌కల్యాణ్ చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. కాగా, పడుగుపాడులో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని కలెక్టర్ ఎం హరినారాయణన్ పరిశీలించారు. పలువురికి ఆయన పింఛన్లు పంపిణీచేశారు.

కొడవలూరు: మండలంలో నార్తురాజుపాళెం, కొడవలూరు గ్రామాల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ఇంటింటికీ తిరిగి లబ్ధిదారులకు పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు జీవీఎన్ శేఖర్‌రెడ్డి, కోటంరెడ్డి అమరేంద్రరెడ్డి, మందిపాటి ప్రవీణ్‌కుమార్‌రెడ్డి, నాపా వెంకటేశ్వర్లు నాయుడు, జనసేన, బీజేపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

విడవలూరు: పార్లపల్లి, విడవలూరులోని గిరిజన కాలనీల్లో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి పింఛన్లు పంపిణీచేశారు. ఈసందర్భంగా చంద్రబాబునాయుడి చిత్రపటానికి పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు చెముకుల కృష్ణచైతన్య, పాశం శ్రీహరిరెడ్డి, చెముకుల శ్రీనివాసులు, సత్యవోలు సత్యంరెడ్డి, పల్లం శేషమ్మ పాల్గొన్నారు.

బుచ్చిరెడ్డిపాళెం: బుచ్చి నగర పంచాయతీలోని ఖాజానగర్‌లో స్థానిక నాయకులు బచ్చాబాయ్, షేక్ పర్వీన్‌తో కలిసి ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే ప్రశాంతిరెడ్డి చేతుల మీదుగా 30మందికి పింఛన్లు అందజేశారు. దామరమడుగు పంచాయతీలోని ఆర్‌ఆర్ నగర్ (మఠం కాలనీ)లో ఫింఛన్లు అందజేశారు. 20 వార్డులు, మండలంలోని అన్ని గ్రామాలలో పింఛన్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ శ్రీనివాసులు, టీడీపీ నాయకులు హరికృష్ణ, ఎంపీ శేషయ్య తదితరులు పాల్గొన్నారు.

అర్హులందరికీ పింఛన్లు అందేలా చూస్తా..

వైసీపీ ప్రభుత్వం తమ పింఛన్లు తొలగించిందని ఆర్‌ఆర్ నగర్‌లో జరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డికి పలువురు వృద్ధులు, వితంతువులు ఏకరువు పెట్టారు. దీంతో ఆమె స్పందిస్తూ రాబోయే రోజుల్లో అర్హులందరికీ తప్పకుండా పింఛను అందజేసే బాధ్యత తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఇందుకూరుపేట: మండలంలోని డేవిస్‌పేట గిరిజన కాలనీ, కొత్తూరు బీసీ కాలనీలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని పింఛన్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో దువ్వూరు కల్యాణ్‌రెడ్డి, రావెళ్ల వీరేంద్రచౌదరి, చెంచుకిషోర్‌యాదవ్, మునగాల రంగారావు, తదితరులు పాల్గొన్నారు.

సైదాపురం: మండలంలోని గ్రామాల్లో సోమవారం ఉదయం నుంచి మండల అధికారులు, సచివాలయం సిబ్బంది, టీడీపీ నాయకులు కలసి ఇంటింటికి వెళ్లి పింఛను అందజేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సుధాకర్ మాట్లాడుతూ 94.79శాతం పంపిణీ పూర్తిచేశామన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ ప్రవీణ్‌కుమార్, మండల శాఖ అధికారులు, సిబ్బంది, టీడీపీ మండలాధ్యక్షుడు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి మండల నాయకులు పాల్గొన్నారు.



సైదాపురం: జోగిపల్లిలో పింఛను అందజేస్తున్న సర్పంచు కృష్ణంరాజు

వైద్యులకు సన్మానం



డాక్టర్‌ను సన్మానిస్తున్న ట్రస్టు సభ్యులు

కోవూరు, జూలై 1: జాతీయ వైద్యుల దినోత్సవం సందర్భంగా పట్టణంలోని జడ్పీ బాలికల పాఠశాలలో సోమవారం వైద్యుల్ని ఘనంగా సన్మానించారు. పెద్ది ప్రభావతి చారిటబుల్ ట్రస్టు సభ్యులు 13 మంది వైద్యులకు శాలువాలు కప్పి సన్మానించి జ్ఞాపికలు బహూకరించారు. అనంతరం డాక్టర్ బిపిన్‌రాయ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పూర్వ ప్రధానోపాధ్యాయుడు నరసింహమూర్తి, ప్రభుత్వ వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ వెంకటాచలపతిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ధూపదీప నైవేద్య పథకం మంజూరు చేయాలి

వెంకటాచలం, జూలై 1: దూపదీప నైవేద్య పథకాన్ని అన్ని దేవాలయాలకు మంజూరు అయ్యేలా కృషి చేయాలని పరమేశ్వరి అమ్మవారి దేవాలయాల రాష్ట్ర అధ్యక్షుడు ఆరుముళ్ల మురళీ కలెక్టర్ హరినారాయణన్‌ను కోరారు. నెల్లూరులోని కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్‌ను కలిసి ఈమేరకు వినతిపత్రాన్ని అందజేశారు. కార్యక్రమంలో బొద్దుకూరు నారాయణ తదితరులున్నారు.

జొన్నవాడ ఆలయ ఈవోగా శ్రీనివాసులురెడ్డి



ఈవోను సత్కరించిన ఆలయ అర్చకులు, సిబ్బంది

బుచ్చిరెడ్డిపాళెం, జూలై 1: జొన్నవాడ మల్లికార్జున స్వామి, కామాక్షితాయి ఆలయ కార్యనిర్వహణాధికారిగా ఆర్వభూమి వెంకట శ్రీనివాసులురెడ్డి సోమవారం బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా ఆలయ అర్చకులు, సిబ్బంది ఆయనను సత్కరించారు. ముందుగా ఆయన ఆలయంలో స్వామి, అమ్మవార్లను దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు స్వామి, అమ్మవార్లకు ప్రత్యేక పూజలుచేసి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

జగనన్న లేఅవుట్‌లో అక్రమాలపై విచారణ జరపాలి

● తహసీల్దార్‌కు టీడీపీ నేతల వినతి



తహసీల్దార్‌కు వినతిపత్రం ఇస్తున్న టీడీపీ నేతలు

వెంకటాచలం, జూలై 1: గత వైసీపీ ప్రభుత్వంలో మాజీ మంత్రి కాకాణి గోవర్ధన్‌రెడ్డి ముఖ్య అనుచరుడు, మాజీ జడ్పీటీసీ మందల వెంకటశేషయ్య, అతని అనుచరులు స్థానిక జగనన్న లేఅవుట్‌లో అక్రమాలకు పాల్పడ్డారని, వీటిపై క్షేత్రస్థాయిలో విచారణ చేపట్టాలని సోమవారం తహసీల్దార్ పూర్ణచంద్రరావును స్థానిక టీడీపీ నేతలు కోరారు. లేఅవుట్‌లో ఇళ్ల స్థలాలు అర్హులకు ఇవ్వకుండా బయట వారికి ఇచ్చారని, లేఅవుట్‌లో సగానికి పైగా ఇళ్ల స్థలాలు అమ్ముకొని వైసీపీ నేతలు కోట్ల రుపాయలు దోచుకున్నారని ఆరోపించారు. ఈ అక్రమాలను సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి దృష్టికి కూడా తీసుకెళ్తామన్నారు. అక్రమాలకు పాల్పడిన వైసీపీ నేతలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కాగా, టీడీపీ నేతల ఫిర్యాదుపై స్పందించిన తహసీల్దార్ క్షేత్రస్థాయిలో పూర్తి విచారణ చేయిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో బత్తాల రఘురామయ్య, యనమల రాజేంద్ర, సండి రమణయ్య, తురక సుధాకర్, తదితరులున్నారు.

మధ్యాహ్న భోజనం పరిశీలన

వెంకటాచలం, జూలై 1: మండలంలోని కంటేపల్లి పంచాయతీ ఎస్సీ కాలనీలో ఉన్న ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్థానిక నేతలు మధ్యాహ్న భోజన నాణ్యతను పరిశీలించారు. ఈసందర్భంగా పిల్లలతో కలిసి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆస్తోటి నాగరాజు, రవికుమార్ తదితరులున్నారు.

విలువలతో కూడిన విద్యాభివృద్ధికి కృషి

ముత్తుకూరు, జూలై 1: విలువలతో కూడిన విద్యాభివృద్ధికి అదాని ఫౌండేషన్ కృషి చేస్తుందని అదాని కృష్ణపట్నం పోర్టు కార్పొరేట్ అఫైర్స్ హెడ్ జి.వేణుగోపాల్ తెలిపారు. కృష్ణపట్నం పంచాయతీ ఆర్కాట్‌పాలెంలోని అంగన్‌వాడీ సెంటర్‌లో అదాని ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేక్లాస్, ఎల్‌కేజీ, యూకేజీ, ఇంగ్లీషు మీడియం త రగతులను ఆయన సోమవారం ప్రారంభించారు. అదాని ఫౌండేషన్, అదాని కృష్ణపట్నం పోర్టు సహకారంతో అంగన్‌వాడీ సెంటర్ అభివృద్ధి పాటుపడుతున్నట్లు తెలిపారు. ఆయా విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలను, విద్యా సామాగ్రిని పంపిణీ చేశారు. విద్య ప్రాముఖ్యతను విద్యార్థులు, తల్లిదండ్రులకు వివరించారు. ఈ కార్యక్రమంలో అదాని ఫౌండేషన్ హెడ్ రాజేష్‌రంజన్, పోర్టు ప్రతినిధులు ముత్యంజయ్‌రామ్; డాక్టర్ రమేష్‌బాబు, కృష్ణపట్నం ఎంపీటీసీ సభ్యులు జయలక్ష్మీ, మొలకయ్య, పోలయ్య, తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్ జ్యోతి మృతికి పలువురి సంతాపం

నెల్లూరు (వైద్యం) : డాక్టర్ జ్యోతి మృతి వార్త తెలుసుకున్న డీఎంహెచ్‌వో పెంచలయ్య హుటాహుటిన జీజీహెచ్‌కు చేరుకున్నారు. ఏడాదిన్నర క్రితమే జ్యోతి విధుల్లో చేరారని, మంచి వైద్యురాలిగా పేరు తెచ్చుకుందని మీడియాకు వెల్లడించారు. డీఎంహెచ్‌వోతోపాటు పలువురు ప్రాజెక్టు అధికారులు, పీహెచ్‌సీ వైద్యులు భారీగా జీజీహెచ్‌కు చేరుకుని విచారం వ్యక్తం చేశారు. డాక్టర్స్ డే రోజే ఓ వైద్యురాలు మృత్యువాత పడటంపై తోటి వైద్యులు ప్రగాఢ సానుభూతిని తెలియచేశారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యుల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ అమరేంద్రనాథ్‌రెడ్డి, హంస జిల్లా అధ్యక్షుడు చేజెర్ల వెంకటేశ్వరరెడ్డి వేర్వేరుగా సంతాపం వ్యక్తం చేశారు.

నెల్లూరు సిటీ, రూరల్ కోవూరు, సర్వేపల్లి

మాట ఇచ్చాం.. పింఛన్ పెంచాం

- అవ్వాతాతలకు నగదు అందజేసిన మంత్రి నారాయణ
- నగరం, రూరల్‌లో పెన్షన్లు పంపిణీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యేలు



కల్లూరుపల్లిలో పింఛన్ అందజేస్తున్న ఎంపీ వీపీఆర్, ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి



సీఎం చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం కార్యక్రమంలో మంత్రి నారాయణ, కోటంరెడ్డి శ్రీనివాసులు రెడ్డి

నెల్లూరు (సిటీ), జూలై 1 : ఇచ్చిన మాట ప్రకారం పింఛను నగదు పెంచి ఆ మొత్తాన్ని లబ్ధిదారుల ఇంటికి వెళ్లి అందజేశామని రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి పొంగూరు నారాయణ అన్నారు. సోమవారం ఆయన నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, ఎన్‌ఎంసీ కమిషనర్ వికాస్ మర్మత్‌లతో కలసి నగరంలోని పలు ప్రాంతాలలో సుడిగాలి పర్యటన చేశారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి సామాజిక పింఛను నగదు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జూలై 1న పెంచిన పింఛను నగదుతో పాటు ఏప్రిల్, మే, జూన్ నెలలకు రూ.వెయ్యి చొప్పున మొత్తం రూ. 7 వేలు నగదును ఇంటికి వచ్చి ఇస్తామన్న చంద్రబాబు మాట నెరవేర్చారని తెలిపారు. పంఛన్ నగదు అందుకున్న అవ్వ, తాతల కళ్లలో ఆనందం చూసి గర్వంగా ఉందన్నారు. నగరంలో ఒక్క సారిగా 8 వేల మందితో ఏకకాలంలో పింఛను పంపిణీ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి, డిప్యూటీ మేయర్ రూప్‌కుమార్, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనురాధ, మాజీ జడ్పీటీసీ విజేతరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

● చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం

నెల్లూరు(హరనాథపురం) : పొగతోట ప్రాంతంలో చంద్రబాబు చిత్రపటానికి తెలుగుదేశం పార్టీ యూనిట్ ఇన్‌చార్జి ఎద్దు మహేష్, క్లస్టర్ ఇన్‌చార్జి పుట్ట అజయ్‌రెడ్డి తదితరులు పాలభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో బూత్ కన్వీనర్ పాటిబండ్ల లత, బీఎల్‌ఏ మాధవి, చిరంజీవి నాయుడు పాల్గొన్నారు.

కల్లూరిపల్లిలో...

ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం పింఛను నగదును పెంచి మొ త్తంగా ఒకేసారి పేదలకు అందించామని నెల్లూరు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి అన్నా రు. ఆయన దత్తత తీసుకున్న 24వ డివిజన్ కల్లూరిపల్లిలో రూరల్ ఎమ్మె ల్యే కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, స్థానిక కార్పొరేటర్ అరవ శాంతితో కలిసి లబ్ధిదారులకు ఇంటింటికి వెళ్లి పింఛను నగదు అందజేశారు. అనంతరం ఎమ్మెల్యే శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ జగన్ అనాలోచిత నిర్ణయాల వల్ల రాష్ట్రం వెనక్కుపోయిందన్నారు. ప్రజలు సరైన సమయంలో సరైన నిర్ణయం తీసుకుని రాష్ట్రాన్ని అనుభజ్ఞుడైన చంద్రబాబు నాయకత్వానికి జై కొట్టారన్నారు. కాగ జిల్లా కలెక్టర్ ఎం హరినారాయణన్ మండలంలోని దేవరపాళెంలో పింఛన్ల పంపిణీ ప్రక్రియను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక సచివాలయ సిబ్బందితో కలిసి ఆయన ఇంటింటికి వెళ్లి నూతన పింఛన్లను లబ్ధిదారులకు అందించారు. అల్లీపురంలో టీడీపీ సీనియర్ నేత, మాజీ ఉప సర్పంచు పోలూరు సుబ్బయ్య నేతృత్వంలో చంద్రబాబు, పవన్‌కళ్యాణ్, శ్రీధర్‌రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. గుడిపల్లిపాడులో టీడీపీ నాయకులు మేకల అనిల్, సౌత్‌మోపూరు, ఆమంచర్ల గ్రామాలలో జలదంకి సుధాకర్, పముజుల ప్రదీప్, రాపూరు చంద్రశేఖర్‌లు పింఛన్లు అందించారు.

● యలమవారిదిన్నెలో...

నెల్లూరు(విద్య) : నగరంలోని యలమవారిదిన్నె ప్రాంతంలో జరిగిన పింఛన్ పంపిణీ కార్యక్రమంలో నారాయణ విద్యాసంస్థల జీఎం, టీడీపీ సీనియర్ నేత వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి పాల్గొని లబ్ధిదారులకు పింఛన్ నగదు అందజేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు కాయల మధు, ఊటుకూరు చంద్ర, పేనేటి దాసు, కాయల తిరుపతి, దాన మహేష్ తదితరులు పాల్గొన్నారు.

డివిజన్లలో పింఛన్ల పండుగ

నెల్లూరు(సాంస్కృతికం) : నగరంలోని 30, 31, 32, 33, 44వ డివిజన్‌ల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్ల పంపిణీ జరిగింది. సచివాలయ సిబ్బందితోపాటు స్థానిక టీడీపీ, బీజేపీ, జనసేన నాయకులు ఉదయం 6 గంటలకే అవ్వాతాతలకు రూ.7వేలు, వికలాంగులకు రూ.6వేలు వంతున ఎన్టీఆర్ భరోసా పింఛన్లు అందజేశారు. 44వ డివిజన్‌లలో తెలుగుదేశం పార్టీ వాణిజ్య అధ్యక్షుడు, డివిజన్ ఇన్‌చార్జ్ దర్శి హరికృష్ణ ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలభిషేకం చేశారు. సావిత్రినగర్ 1వ వీధిలో పింఛన్ల పంపిణీలో వీఆర్‌వో మురళీకృష్ణ, విశ్రాంత సోషల్ వెల్ఫేర్ అధికారి ఎస్‌కె.ఖాసిం తదితరులు పాల్గొన్నారు.



మన్సూర్‌నగర్‌లో పింఛన్ పంపిణీ చేస్తున్న సచివాలయ ఉద్యోగి



యలమవారిదిన్నెలో పెన్షన్ నగదు అందజేస్తున్న విజయభాస్కర్‌రెడ్డి



44వ డివిజన్‌లో చంద్రబాబు చిత్రపటానికి పాలభిషేకం చేస్తున్న లబ్ధిదారులు

కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను పునరుద్ధరించాలి

● సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్

నెల్లూరు(వైద్యం), జూలై 1 : కృష్ణపట్నం పోర్టు కంటైనర్ టెర్మినల్‌ను వెంటనే పునరుద్ధరించాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్‌కుమార్ డిమాండ్ చేశారు. సోమవారం సీఐటీయూ జిల్లా కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. పోర్టు అదాని చేతికి వచ్చిన తర్వాత ఇతర పోర్టులలో ఉన్న వ్యాపార లావాదేవిలతో కృష్ణపట్నం పోర్టు ప్రయోజనాలను బలిచేస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. సర్వేపల్లి ఎమ్మెల్యే సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి పోర్టులోని కంటైనర్ టెర్మినల్ పోయి ఇక్కడ ఎలాంటి కార్యకలాపాలు జరగలేదని నిర్ధారించుకున్నారన్నారు. మళ్లీ ఇక్కడ యధావిధిగా కార్యకలాపాలు జరిగేలా అవసరమైతే ఆదానిని ప్రాధేయపడతానని చెప్పారన్నారు. కేవలం బొగ్గు, బూడిద, ఐరన్‌వోర్ లాంటి వాటిని దిగుమతి, ఎగుమతి చేస్తూ పర్యావరణాన్ని పోర్టు నాశనం చేస్తుందని దుయ్యబట్టారు. ఈ నేపథ్యంలో ఆదానిపై చర్యలు తీసుకోవాల్సిన అవసరం టీడీపీ ప్రభుత్వానికి ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు టీవీవీ ప్రసాద్, పోర్టు వర్కర్స్ యూనియన్ జనరల్ కార్యదర్శి గోగుల శ్రీనివాసులు, నేతలు అల్లాడి గోపాల్, సురేష్, రాజా తదితరులు పాల్గొన్నారు.

సమాజంలో నర్సింగ్ వృత్తి చాలా విలువైంది..!

నెల్లూరు(సిటీ), జూలై 1 : నేటి సమాజంలో నర్సింగ్ వృత్తి చాలా విలువైందని వక్తలు అభిప్రాయపడ్డారు. సోమవారం నెల్లూరురూరల్లోని ధనలక్ష్మీపురం వద్ద ఉన్న బొల్లినేని నర్సింగ్ కళాశాలలో ల్యాంప్ లైటింగ్ నిర్వహించారు. కిమ్స్ చీఫ్ ఆపరేటింగ్ అధికారి డాక్టర్ సతీష్‌కుమార్, ప్రముఖ గైనకాలజిస్టు డాక్టర్ టీజీ లక్ష్మీదుర్గా, కిమ్స్ సీతఈవో టీగిరినాయుడు పాల్గొని మాట్లాడారు. అనంతరం అకడమిక్, జిల్లా, రాష్ట్ర స్థాయిలో, క్రీడల్లో తొలి స్థానంలో నిలిచిన విద్యార్థులకు బహుమతులు, నర్సింగ్ పూర్తి చేసుకున్న వారికి పట్టాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నర్సింగ్ కాలేజీ డీజీఎం శివమాల, ప్రిన్సిపాల్ డాక్టర్ అశోక్ పాల్గొన్నారు.

డీకేడబ్ల్యూ అధ్యాపకుడు జోజి ఉద్యోగ విరమణ

నెల్లూరు(విద్య), జూలై 1 : నగరంలోని డీకే ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో రాజనీతి విభాగాధిపతి కమతం జోజి సోమవారం ఉద్యోగ విరమణ పొందారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డిగిరి మాట్లాడుతూ అధ్యాపకుడిగా, కళాశాల పీఆర్‌వోగా జోజి ఉత్తమ సేవలందించారన్నారు. అనంతరం పలువురు అధ్యాపకులు, విద్యార్థులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ రమణరావు, అధ్యాపకులు డాక్టర్ రాంబాబు, రమణారెడ్డి, కోఆర్డినేటర్ డాక్టర్ ప్రసాద్, కళాశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

అంకితభావంతో విధులు : డీఎఫ్‌వో చంద్రశేఖర్



రేంజర్ శివకుమార్‌రెడ్డిని సన్మానిస్తున్న డీఎఫ్‌వోలు చంద్రశేఖర్, శ్రీనివాసులరెడ్డి, తదితరులు

నెల్లూరు(వెంకటేశ్వరపురం), జూలై 1 : అటవీ శాఖలోని పలు విభాగాల్లో అంకితభావంతో పని చేసిన వ్యక్తి చల్లా శివకుమార్‌రెడ్డి అని జిల్లా అటవీశాఖ అధికారి చంద్రశేఖర్ పేర్కొన్నారు. జిల్లా సోషల్ ఫారెస్టు విభాగంలో కావలి రేంజ్ అధికారిగా పనిచేసి పదవీ విరమణ చేసిన శివకుమార్‌రెడ్డి సన్మాన కార్యక్రమం ఆదివారం రాత్రి నగరంలోని పొదలకూరు రోడ్డులో ఉన్న సోషల్ ఫారెస్టు కార్యాలయం లో జరిగింది. ఈ సందర్భంగా 40 ఏళ్లుగా ఆయన అటవీశాఖ కు చేసిన సేవలను పలువురు ప్రశంసించారు. అనంతరం శివకుమార్‌రెడ్డి-శైలజ దంపతులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో సోషల్ ఫారెస్టు డీఎఫ్‌వో శ్రీనివాసులరెడ్డి, పలువురు రేంజర్‌లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

వైద్యులు సమాజంలో దైవంతో సమానం

నెల్లూరు(వైద్యం), జూలై 1 : ఆపదలో ఉన్న వారిని ఆదుకొని వారికి ప్రాణం పోస్తున్న వైద్యులు దైవంతో సమానమని నారాయణ మెడికల్ గ్రూప్ ఏజీఎం చౌకిచెర్ల భాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం వైద్యుల దినోత్సవం సందర్భంగా పీహెచ్‌పీ అసోసియేషన్ ఆధ్వర్యంలో నారాయణ ఆసుపత్రిలో జాతీయ వైద్యుల దినోత్సవం ఘనంగా జరిగింది. నారాయణ దంత వైద్య కళాశాల ప్రిన్సిపాల్ అజయ్ రెజినాల్డ్ మాట్లాడారు. అనంతరం డాక్టర్లు శివకుమార్, సునీల్ కుమార్, ప్రసాద్, వందన రఘునాథ్, కన్నన్, లావణ్యలను ఘనంగా సన్మానించారు. అదేవిధంగా పొగతోటలోని డాక్టర్లు అశ్వినికుమార్, రాజేంద్రరెడ్డి, శ్రీలతరెడ్డి, చైతన్యకుమార్‌రెడ్డి, వినీలరెడ్డి, కళ్యాణి, చింజీవిలను శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో పీహెచ్‌పీ జిల్లా అధ్యక్షుడు శాఖవరపు వేణుగోపాల్, దేవరకొండ శ్రీనివాసులు, నరసాపురం ప్రసాద్, ఉప్పటపాటి రామదాసు, చిట్టూరి వీరయ్య, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

అనుమతులు లేని వాటర్ ప్లాంటును మూసేయండి

నెల్లూరు రూరల్, జూలై 1 : తమ ప్రాంతంలో ప్రాణహానిగా మారిన వాటర్ ప్లాంటును మూసేయాలని 19వ డివిజన్ పరిధిలోని ముత్యాలపాళెం వాసులు ఎన్‌ఎంసీ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సోమవారం కార్పొరేషన్ కార్యాలయంలో నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికలో వినతిపత్రం అందించారు. ఇక్కడ నిర్వహిస్తున్న వాటర్ ప్లాంటుకు ఎన్‌ఎంసీ నుంచి ఎలాంటి అనుమతులు లేవన్నారు. సిలుము పట్టిన నీళ్లనే విక్రయించడం వల్ల విషజ్వరాలు, వ్యాధులు వస్తున్నాయని, అధికారులు పరిశీలించి ప్లాంటు మూసివేయాలన్నారు. అనంతరం నగరంలో పలు ప్రాంతాల నుంచి వచ్చిన అనేక మంది తమ సమస్యలు పరిష్కరించాలని వినతులు అందించారు.

సస్పెండ్ చేసినా మెడికల్ షాపులు ఓపెన్!

నెల్లూరు రూరల్, జూలై 1 : నెల్లూరు రూరల్ నియోజకవర్గ పరిధిలోని 17వ డివిజన్ ధనలక్ష్మీపురంలో రెండు మెడికల్ షాపులను వైద్య, ఆరోగ్య శాఖ అధికారులు తనిఖీ చేసి మూయించారు. ఈ షాపుల్లో బిల్లులు సరిలేక పోవడం, ఫార్మసిస్ట్ లేకపోవడాన్ని గుర్తించి సస్పెన్షన్ ఆర్డర్ ఇచ్చినట్లు డ్రగ్ ఇన్‌స్పెక్టర్ కీర్తి సోమవారం తెలిపారు. అయితే, శుక్రవారం ఈ షాపులకు 7 రోజుల సస్పెన్షన్ ఉత్తర్వులివ్వగా వాటిని ధిక్కరించిన షాపుల యజమానులు సోమవారమే దుకాణాలు తెరవడం గమనార్హం.

లోక కల్యాణం కోసం కంస వధ

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 1 : కంసుడు స్వయాన మేనమామ అయినప్పటికీ శ్రీకృష్ణుడు లోకకల్యాణం కోసం వధించారని విద్వాన్ శతావధాని కొండేపి మురళీకృష్ణ ప్రవచనం చేశారు. ధర్మస్థానంలో బంధుప్రీతి ఉండరాదని శ్రీకృష్ణ చరితంలోని ప్రతి ఘట్టం మనకు తెలియజేస్తోందన్నారు. సోమవారం బాలాజీనగర్ సీతారామ మందిరంలో పద్యసారస్వత పరిషత్ ఆధ్వర్యంలో జరుగుతున్న శ్రీకృష్ణ కథామృతం సప్తాహంలో ఆయన కంస వధపై ప్రవచనం చేశారు. అనంతరం ఆయనను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పి.లక్ష్మీనరసింహారావు, చీమకుర్తి వెంకటేశ్వరరావు, అన్నవరం సత్యనారాయణ, అగస్త్యరాజు సుబ్బారావు, సమనానంద స్వామీజీ, దేవరకొండ మురళీకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థుల రక్తదానం

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 1 : నగరంలోని మాస్టర్ మైండ్స్ విద్యాసంస్థలో సోమవారం చార్టెడ్ అకౌంట్స్ డే జరిగింది. విద్యార్థులు స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. సేవా బ్లడ్ బ్యాంకు సహకారంతో జరిగిన రక్తదాన శిబిరంలో రక్తదానం చేసిన వారికి బ్రాంచి అడ్మిన్ ప్రిన్సిపాల్ చైతన్య, అకడమిక్ ప్రిన్సిపాల్ ప్రవీణ్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, సిబ్బంది, బ్లడ్ బ్యాంకు సభ్యులు పాల్గొన్నారు.

డాక్టర్లకు అభినందనలు

నెల్లూరు(సాంస్కృతికం), జూలై 1 : డాక్టర్స్ డే సందర్భంగా మురగిరిపూడి ట్రస్ట్, లయన్స్ క్లబ్ ప్రతిభ సభ్యులు కంటి వైద్య నిపుణులు డాక్టర్ జ్యోతి, రాజశేఖర్ దంపతులను సోమవారం ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురి వైద్యుల గృహాలకు వెళ్లి శాలువాలతో సత్కరించి అభినందనలు తెలిపారు. క్లబ్‌కు కమింగ్ అధ్యక్షుడు ఎం.సతీష్‌కుమార్, అధ్యక్షుడు రూపేష్, కార్యదర్శి శ్రీనివాసులు, సుభాషిణి, సతీష్, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.



చిట్టమూరులోని కొత్తగుంట వద్ద పింఛన్ డబ్బులతో సీఎం చంద్రబాబు కటౌట్ వద్ద కృతజ్ఞతలు తెలుపుతున్న మహిళ

పింఛన్ల పండుగ

ఒకే రోజు ఇళ్లవద్దే పెంచిన మొత్తం అందుకున్న అవ్వాతాతల ఆనందం

కూటమి ప్రభుత్వం పెంచిన పింఛన్ల పంపిణీ కార్యక్రమం జిల్లా అంతా పండుగలా సాగింది. ఉదయం ఆరింటికే అవ్వాతాతల వాకిట్లో సచివాలయ సిబ్బంది వాలిపోయారు. ఒకేసారి ఏడువేలు అందుకున్న కళ్లు ఆనందంతో మెరిసాయి. ఆరువేలు అందుకున్న దివ్యాంగులు, పదివేలు, పదిహేను వేలు వంతున అందుకున్న దీర్ఘవ్యాధులున్నవారు కన్నీటితో చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలిపారు. శాసనసభ్యులు, కూటమి పార్టీల నాయకులు పింఛను అందించి, ఈ సంబరాల్లో పాల్గొన్నారు. ఒకే రోజు జిల్లాలో 95.67 శాతం మందికి ఇంటివద్దనే పింఛన్లు అందించి సచివాలయ సిబ్బంది శభాష్ అనిపించుకున్నారు. దీంతో ఎన్నికల కోడ్ వేళ పింఛన్లు అందకుండా చంద్రబాబు కుట్ర చేశారంటూ జగన్ చేసిన ప్రచారం అబద్ధమని తేలిపోయింది. వలంటీర్లు లేకుండా పంపిణీ అసాధ్యమన్న వాదనా వీగిపోయింది.

– తిరుపతి, ఆంధ్రజ్యోతి

ఉబ్బితబ్బిబ్బైన సరస్వతమ్మ



డక్కిలి మండలం మోపూరుకు చెందిన నీలం సుబ్బారావు వృద్ధాప్యంలో అనారోగ్యంతో మంచంపై నుంచీ లేవలేని స్థితిలో వున్నారు. భార్య సరస్వతమ్మ ఆయన ఆలనాపాలనా చూసుకుంటున్నారు. సోమవారం ఉదయాన్నే తలుపు తట్టిన చప్పుడు వినిపిస్తే వెళ్ళి చూసేసరికి వెంకటగిరి ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ గుమ్మంలో కనిపించారు. ఆయన వెంట స్థానిక టీడీపీ నాయకులు, కార్యకర్తలు, సచివాలయ ఉద్యోగులు వున్నారు. ఇంట్లోకి వెళ్లిన ఎమ్మెల్యే సరస్వతమ్మను పలకరించి ఆమె భర్త ఆరోగ్యం ఎలా వుందంటూ వాకబు చేశారు. తమ ప్రభుత్వం పెన్షన్ మొత్తాన్ని రూ. 3 వేల నుంచీ రూ. 4 వేలకు పెంచిందని, నాలుగు నెలల పెండింగ్ నగదుతో కలిపి మొత్తం రూ. 7 వేలు ఆమె చేతికందించారు. స్వయంగా ఎమ్మెల్యే ఇంటికొచ్చి పెంచిన పెన్షన్ మొత్తాన్ని ఇవ్వడంతో సరస్వతమ్మ సంతోషంతో ఉబ్బితబ్బిబ్బైంది. ఆమె ముఖంలో సంతోషం చూసిన ఎమ్మెల్యే ఇలాంటి పనులతోనే ఆత్మ సంతృప్తి వస్తుందంటూ వ్యాఖ్యానించారు.

పింఛన్ల పంపిణీ
95.67 శాతం
2,57,500మందికి
రూ.174.5కోట్ల అందజేత
తిరుపతి జిల్లాకు
రాష్ట్రంలో 7వ స్థానం

మనోవ్యధ తీర్చిన చంద్రబాబు



ఇంటి పెద్దగా కుటుంబాన్ని పోషించాల్సిన నేను కిడ్నీలు దెబ్బతినడంతో డయాలసిస్ కోసం ఇంట్లో వారికే భారంగా మారానని బాధపడని రోజు లేదు... ప్రభుత్వం రూ. 5 వేలు పెన్షన్ ఇస్తే మిగిలింది ఇంట్లో వాళ్ళు భరిస్తున్నారు. ఇపుడు చంద్రబాబు ప్రభుత్వం రూ. 5 వేల పెన్షన్ రూ. 15 వేలకు పెంచింది. ఈరోజే పెంచిన పెన్షన్ చేతికొచ్చింది. ఈ నెల నుంచీ ఇంట్లో వాళ్ళను కష్టపెట్టకుండా ఆ డబ్బుతో డయాలసిస్ చేయించుకుంటా. ఇంటికి బరువయ్యానే అన్న మనోవ్యధ లేకుండా చేసిన చంద్రబాబుకు చేతులెత్తి మొక్కుతున్నా...

– కిడ్నీ బాధితుడు తాళ్ళ మార్కండేయులు, ఉపాధ్యాయ కాలనీ, వెంకటగిరి

నారాయణమ్మ నవ్వింది!



చిల్లకూరు దళితవాడకు చెందిన నారాయణమ్మ పక్షవాతంతో బాధపడుతోంది. మాట్లాడలేదు. చేతులు సైతం సక్రమంగా కదిలించే పరిస్థితి లేదు. మొన్నటి దాకా గత ప్రభుత్వంలో నెలవారీ రూ. 5 వేలు పెన్షన్ అందేది. ఆ డబ్బు నెలకంతా మందులకే సరిపోయేది కాదు.సోమవారం పెంచిన పెన్షన్ మొత్తం రూ. 15 వేలు సచివాలయ ఉద్యోగి, టీడీపీ నాయకులు ఇంటికి వెళ్ళి ఆమెకు అందజేశారు. పక్షవాతం కారణంగా మాట్లాడలేని స్థితిలో వున్నప్పటికీ అంత డబ్బు చేతిలో పెట్టేసరికి ఆమె ముఖం సంతోషంతో వెలిగిపోయింది. నవ్వు ముఖంతో చల్లగా వుండండంటూ చేతిని కదిలించి దీవించే ప్రయత్నం చేసింది.

ఎల్లమ్మ ఆనందం

తిరుపతి 43వ డివిజన్‌లోని యశోదనగర్‌లో ఓ చిన్న అద్దెగదిలో ఎల్లమ్మ (70) ప్రభుత్వం ఇచ్చే నెలవారీ పింఛన్, రేషన్‌తో జీవిస్తోంది. చంద్రబాబు ప్రభుత్వం పెంచిన పింఛన్ సోమవారం ఇస్తారని తెలుసుకుని ఉదయాన్నే నిద్రలేచింది. ఇంటిముందుకు రాగానే అప్పటికే సచివాలయ సిబ్బందితో పాటు చేరుకున్న కూటమి పార్టీల శ్రేణులు ఆప్యాయంగా పలకరించారు. 'ఇదిగో ఎల్లవ్వా....చంద్రబాబు పింఛన్ పంపించారు' అంటూ ఆమె చేతికి అందించారు.గత నెల వరకూ రూ.3వేల పింఛన్ తీసుకుంటున్న చేతికి రూ.7వేలు రాగానే ఆమె ఆనందానికి అవధుల్లేకుండా పోయాయి.



పెంచిన పెన్షన్‌తో బతికిపోతాం



ఈ ఫొటోలో నులక మంచంపై వున్న అద్దూరి సూరమ్మకు 85 ఏళ్ళు. ఓజిలి మండలం కొత్తపేటకు చెందిన నిరుపేద గిరిజన కుటుంబం. కళ్ళు కనపడవు. లేవలేని స్థితిలో వుంది. వెనుక నిలుచున్నది ఆమె కూతురు బంగారమ్మ వయసు 62. వితంతువు. పిల్లలు లేరు. ఒంటరైన బంగారమ్మ ఒంటరిగా వున్న తల్లి వద్ద చేరి ఆలనాపాలనా చూసుకుంటోంది. ఇరువురికీ పెన్షన్ వస్తుంది. ఇప్పటిదాకా ఇద్దరికీ చెరి రూ. 3 వేల చొప్పున నెలకు రూ. 6 వేలు వచ్చేది. ఇక నుంచీ పెంచిన మొత్తం ఇద్దరికీ చెరి రూ. 4 వేల చొప్పున నెలనెలా రూ. 8 వేలు అందనుంది. కాగా సోమవారం గత నాలుగు నెలల పెంచిన మొత్తంతో కలిపి ఇద్దరికీ రూ. 14 వేలు అందడంతో వారి సంతోషానికి అవధుల్లేకుండా పోయాయి. పెంచిన పెన్షన్ రూ. 8 వేలు తమకు సరిపోతుందని దానితోనే బతికేస్తామంటూ కూతురు బంగారమ్మ సంబరంగా చెప్పింది.

వలంటీర్లు లేకున్నా సజావుగా పంపిణీ

తిరుపతి(కలెక్టరేట్), జూలై 1 : ఎన్నికలకు ముందు పింఛన్ల పంపిణీకి వలంటీర్లను ఈసీ దూరంగా పెట్టడంతో సమయానికి సొమ్మందక అవ్వాతాతలు ఆందోళన చెందారు.సచివాలయ సిబ్బంది చేత పంపిణీ చేయిస్తే ఇబ్బందులుండవన్న విపక్షాల సూచనలనూ పాలకులు పట్టించుకోకపోవడంతో ఏప్రిల్, మే, జూన్ నెలల్లో బ్యాంకుల చుట్టూ, పోస్టాఫీసుల చుట్టూ ఎండన బడి తిరగలేక వృద్ధులు అల్లాడిపోయారు. ప్రతిపక్షాలకు పెన్షనర్లను వ్యతిరేకం చేయాలనే జగన్ కుట్రకు అధికారులు వత్తాసు పలికారు.వలంటీర్లు లేకపోతే సకాలంలో పెన్షన్లు పంపిణీ చేయడం సాధ్యం కాదని వాదించారు.అయితే పరిపాలకులు సమర్థులైతే ఏదైనా సాధ్యమే అన్నదానికి జిల్లావ్యాప్తంగా సోమవారం పంపిణీ అయిన ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లే ఉదాహరణ. జిల్లాలో గ్రామ, వార్డు సచివాలయాల పరిధిలో 11,714మంది వలంటీర్లు పని చేసేవారు. పెన్షన్లు పంపిణీ చేయడానికి మూడు, నాలుగు రోజులు పట్టేది. అయితే ఈ నెల వలంటీర్లు లేకున్నా ఒక్కరోజులోనే 95.67శాతం పింఛన్లను సచివాలయ సిబ్బందిచేత పంపిణీ చేయించి ప్రభుత్వం శభాష్ అనిపించుకుంది. జిల్లాలోని 691 గ్రామ, వార్డు సచివాలయాల్లో పని చేస్తున్న 5,827మంది సిబ్బందికి 50మంది లెక్కన పెన్షనర్లను కేటాయించి సోమవారం ఉదయం 6గంటల నుంచే పెన్షన్ల పంపిణీని ప్రారంభించింది. పింఛనుదారుల ఇళ్లకు వెళ్లి చంద్రబాబు ఎన్నికల్లో హామీ ఇచ్చిన విధంగా మూడు నెలల అరియర్స్‌తో పాటు రూ.7వేల పింఛను మొత్తాన్ని పంపిణీ చేశారు. 2,69,162మంది పింఛనుదార్లకు గాను మొదటి రోజే 2,57,500 మందికి సచివాలయ సిబ్బంది పింఛన్లు పంపిణీ చేయడం గమనార్హం. మొదటి రోజే సుమారు రూ.174.5కోట్ల నగదు పింఛనుదారులకు అందింది.మిగిలిన 4శాతం మందిలో కూడా కొంత మంది మరణించడం,మరికొంతమంది ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్న వారేనని జిల్లా యంత్రాంగం తెలిపింది. రాష్ట్రంలోనే ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పంపిణీలో 95.67 శాతంతో జిల్లా 7వ స్థానంలో నిలిచింది.వలంటీర్లు లేకున్నా సచివాలయ సిబ్బందితోనే పింఛన్లను పంపిణీ చేయవచ్చని నాడు అన్న చంద్రబాబు మాటలు అక్షరాలా నిజమయ్యాయి.

గ్రీవెన్స్ దేకి తగ్గిన జనం

ఎన్టీఆర్ సామాజిక భద్రతా పింఛన్లను అందుకునేందుకు ఎక్కువమంది ఇండ్ల వద్దే వుండిపోవడంతో కలెక్టరేట్‌లో సోమవారం జరిగిన ప్రజాసమస్యల పరిష్కార వేదికకు అర్జీదారులు తగ్గారు. ప్రతి వారం 150దాకా ఫిర్యాదులందేవి. ఈ వారం 49మంది మాత్రమే సమస్యలను అర్జీరూపంలో అందజేశారు.



పింఛన్ల పంపిణీలో సర్పంచ్

నాగలాపురం, జూలై 1: నాగలాపురం మండలం సురుటుపల్లె పంచాయతీలోని కస్తూరి నాయుడు కండ్రిగ గ్రామంలో సోమవారం పింఛన్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు.వైసీపీ నాయకురాలు, సర్పంచ్ కాంతమ్మను టీడీపీ నాయకులు ఆహ్వానించి ఆమె చేతుల మీదుగా పింఛన్లు పంపిణీ చేయించడం చర్చనీయాంశమైంది.

టీడీపీ కండువాతో సర్పంచ్ పింఛన్ల పంపిణీ
కువ్వాకొల్లి పంచాయతీలో ఉద్రిక్తత

వరదయ్యపాళెం, జూలై 1 : టీడీపీ కండువాలతో వైసీపీ నాయకుడు పింఛన్లు పంపిణీ చేసిన ఘటన సోమవారం వరదయ్యపాళెం మండలంలో చోటు చేసుకుంది. కువ్వాకొల్లి పంచాయతీలో మాజీ సర్పంచ్, తెలుగు మహిళ మండల అధ్యక్షురాలు ఉమామహేశ్వరి, నాయకులు ఉండగా వైసీపీ నాయకుడు, సర్పంచ్ చంద్రయ్య టీడీపీ కండువా కప్పుకుని పింఛన్ల పంపిణీలో పాల్గొన్నారు. దీంతో అక్కడ కాసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. విషయం తెలుసుకున్న టీడీపీ క్లస్టర్ ఇన్‌ఛార్జి నిర్మల్, మరదవాడ సర్పంచ్ కుమారుడు కుమార్ అక్కడికి చేరుకుని సర్దుబాటు చేయడంతో ఆయన అక్కడినుంచి వెళ్లిపోయారు.



ఎన్నికల ఖర్చు వివరాలను 4లోపు సమర్పించాలి
ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులకు సూచన

తిరుపతి(కలెక్టరేట్), జూలై 1: సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థులు ఈ నెల 4వ తేదీ లోపు ఖర్చుల వివరాలను సమర్పించాలని ఇన్‌చార్జి కలెక్టర్ ధ్యానచంద్ర తెలిపారు.లేకుంటే అనర్హత వేటు పడటంతోపాటు తదుపరి ఎన్నికల్లో పోటీచేసే అవకాశం కోల్పోతారన్నారు. జిల్లాలో 156మంది అభ్యర్థులు పోటీ చేశారని వీలైనంత త్వరగా ఖర్చుల వివరాలను సూచించిన ప్రొఫార్మాలో పొందుపరిచి ఇవ్వాలని సూచించారు.

విజిలెన్సు ఏఎస్పీ ఈశ్వర రెడ్డి బదిలీ

తిరుపతి(నేరవిభాగం), జూలై 1: తిరుపతి ప్రాంతీయ విజిలెన్సు ఎన్‌ఫోర్సుమెంటు అదనపు ఎస్పీగా పనిచేస్తున్న ఈశ్వరరెడ్డిని బదిలీ చేస్తూ డీజీపీ ఉత్తర్వులు జారీ చేశారు. ఈయన్ను డీజీపీ కార్యాలయంలో రిపోర్టు చేసుకోవాలన్నారు. ఈశ్వర రెడ్డి స్థానంలో విజయవాడలో విజిలెన్సు ఎస్పీగా పనిచేస్తున్న కరీముల్లా షరీఫ్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు.

కొత్త చట్టాలతో పెరిగిన పారదర్శకత, జవాబుదారీతనం
ఎస్పీ హర్షవర్ధన్ రాజు



మీడియాతో మాట్లాడుతున్న ఎస్పీ హర్షవర్ధన్ రాజు

తిరుపతి(నేరవిభాగం), జూలై 1: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన చట్టాలతో పోలీసు దర్యాప్తులో పారదర్శకత, జవాబుదారీతనం పెరిగిందని ఎస్పీ హర్షవర్ధన్ రాజు తెలిపారు. తన కార్యాలయంలో సోమవారం మీడియాతో ఆయన మాట్లాడారు.'గతంలో ఉన్న ఐపీసీ, సీఆర్‌పీసీ చట్టాలను ప్రభుత్వం రద్దు చేసి.. కొత్త చట్టాలను తెరపైకి తెచ్చింది. ప్రధానంగా మహిళలు, చిన్నపిల్లలకు సంబంధించిన కొన్ని చట్టాలను ఒకే గొడుగు కిందకు తీసుకొచ్చి కొన్ని కఠిన నిర్ణయాలు తీసుకున్నారు. కొత్త చట్టాలు భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు హామీ ఇస్తున్నాయి. గతంలో ఉన్న జీరో ఎఫ్‌ఐఆర్‌తోపాటు ప్రస్తుతం ఎలక్ట్రానిక్ ఎఫ్‌ఐఆర్‌ను ప్రవేశ పెట్టారు. 18 ఏళ్లలోపు బాలికలపై సామూహిక అత్యాచారానికి పాల్పడితే జీవిత ఖైదు లేదా మరణ శిక్ష విధించేలా మార్పులు తీసుకొచ్చారు. ఎక్కడైనా అత్యాచారాలు, హత్యలు, హత్యాయత్నాలు, చోరీలు, దోపిడీలు తదితర ఘటనలు జరిగినప్పుడు పోలీసులు కచ్చితంగా ప్రతి ఆధారాలను వీడియోతీసి.. స్పష్టంగా కోర్టుకు సమర్పించాలి. కొన్ని నేరాల్లో కమ్యూనిటీ సేవలు పెంచడం జరిగింది. భారతీయ నాగరిక్ సురక్ష సంహిత 2023 మేరకు గతంలో ఉన్న సీఆర్‌పీసీలోని 484 చట్టాలను 531కి పెంచారు. కొత్త క్రిమినల్ చట్టాల్లో స్త్రీలు, పిల్లలపై నేరాలను సూచించే 37 విభాగాలను కలిగి ఉన్నాయి. మూడేళ్ల కంటే తక్కువ జైలు శిక్ష విధించదగిన నేరం విషయంలో డీఎస్పీ స్థాయి అధికారి కంటే తక్కువ లేని అధికారి ముందస్తు అనుమతి లేకుండా అరెస్టు చేయకూడదు' అని ఎస్పీ వివరించారు.ఏఎస్పీలు వెంకట్రావు, విమల కుమారి పాల్గొన్నారు.

ఒకటో తారీఖే జీతం
ప్రభుత్వ ఉద్యోగుల్లో ఆనందం

ఒకటో తేదీనే జీతాలు. ఇది ఒకప్పుడు కామన్. ఇప్పుడు ఆశ్చర్యం. ఎందుకంటే.. జగన్ అధికారంలోకి వచ్చాక ఉద్యోగులకు ఒకటో తేదీన జీతాలు పడిన దాఖలాల్లేవు. అసలు ఏ తేదీన జీతాలు వస్తాయో తెలియని పరిస్థితి. అలాంటిది కూటమి ప్రభుత్వం ఒకటో తేదీన జీతం జమ చేసింది. దీంతో తొలిరోజే జీతం చూసుకుని ఎన్నేళ్లయిందోనని ఉద్యోగులు ఆనందం వ్యక్తంచేశారు. ఇది కలా.. నిజమా అన్నట్లుగా చర్చించుకున్నారు. చిత్తూరు జిల్లాలో 98 ప్రధాన ప్రభుత్వ శాఖల్లో 25,748 మంది ఉద్యోగులకు జూన్ నెల జీతాలకింద సుమారు రూ.135 కోట్లు అందజేయాల్సి ఉంది. ఒకటో తేదైన సోమవారం రాత్రి వరకు వారి ఖాతాల్లో డబ్బులు జమవుతున్నాయి. సోమవారం రాత్రికే పూర్తికావచ్చని అధికారులు చెప్పారు. వైసీపీ ప్రభుత్వంలో ప్రతినెలా ఒకటో తేది రెవెన్యూ, జ్యుడిషియల్, ఖజానా, మెడికల్, పోలీసు, సచివాలయ తదితర పది శాఖల్లోపు ఉద్యోగులకే జీతాలు పడేవి. మిగిలిన వారికి విడతల వారీగా 15వ తేదీ వరకు జమయ్యేవి. దీంతో సకాలంలో ఈఎంఐలు కట్టలేక.. పలువురు డిఫాల్టర్లు అయ్యారు. అందుకని కొందరు అధిక వడ్డీలకు అప్పు చేయాల్సి వచ్చింది. గతంలో పీఆర్సీ, డీఏల కోసం ఎదురుచూసిన ప్రభుత్వ ఉద్యోగులు.. గత ఐదేళ్లలో జీతాలిస్తే చాలు అన్నట్లుగా మారారు. అలాంటి వీరికి ఒకటో తేదీన జీతం పడేసరికి ఆనందం వ్యక్తంచేశారు.

విశ్రాంత ఉద్యోగులకూ.. : చిత్తూరు జిల్లాలోని 12,505 మంది ప్రభుత్వ పెన్షనర్లకు సైతం రూ.62.52 కోట్లు సోమవారం రాత్రి వరకు జమవుతూ ఉండటంతో వారి మోముల్లో ఆనందం కనిపించింది. వారికి కూడా ప్రతినెలా 10 లేదా 15వ తేదీ తర్వాతే పెన్షన్ డబ్బులు పడేవి. మందుల కొనుగోళ్లకు తీవ్ర ఇబ్బందులు పడేవారు. వీరికీ పెన్షన్ల జమ సోమవారం రాత్రికంతా పూర్తవుతుందని అధికారులు తెలిపారు.

– చిత్తూరు కలెక్టరేట్

ఐటీఐలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

తడ, జూలై 1: స్థానిక ఐటీఐలో 2024-25 విద్యాసంవత్సరంలో ప్రవేశాలకు దరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని ప్రిన్సిపాల్ ఆదిరెడ్డి తెలిపారు. 10వ తరగతి ఉత్తీర్ణులైన విద్యార్థిని, విద్యార్థులు ఈ ప్రవేశాలకు అర్హులన్నారు. జూలై 24వ తేదీ లోపు డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ.ఐటిఐ.ఎస్ఐసి.ఇన్‌లో తమ దరఖాస్తు చేసుకోవాలని ఆయన తెలిపారు. 27, 28 తేదీల్లో కౌన్సెలింగ్ ప్రక్రియ ఉంటుందని తెలిపారు.

టీం ఇండియాకు అభినందనలు



గూడూరు, జూలై 1: టీ20 ప్రపంచకప్ సాధించిన ఇండియా జట్టుకు గాయత్రి పాఠశాల విద్యార్థులు అభినందనలు తెలిపారు. సోమవారం పాఠశాలలో విద్యార్థులు బ్యాట్, బాల్ ఆకారంలో కూర్చుని టీం ఇండియాకు అభినందనలు తెలిపారు. కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ శివకుమార్‌రెడ్డి, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

వైద్యుల సేవలు మరువలేనివి



వైద్యులను సన్మానిస్తున్న ప్రగతి సంస్థ ప్రతినిధులు

గూడూరు అర్బన్, జూలై 1: వైద్యుల సేవలు మరువలేనివని డాక్టర్ జనార్దన రెడ్డి అన్నారు. సోమవారం ఏరియా ఆసుపత్రిలో ప్రగతి సేవాసంస్థ ఆధ్వర్యంలో అంతర్జాతీయ డాక్టర్ల దినోత్సవం సందర్భంగా వైద్యులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కొవిడ్ లాంటి విపత్కర పరిస్థితులలో వైద్యుల సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. కార్యక్రమంలో కడివేటి చంద్రశేఖర్, శ్రీనివాసులు, రాము తదితరులు పాల్గొన్నారు. రోటరీ భవన్‌లో డాక్టర్లు జనార్దన రెడ్డి, రోహిణి, మైథిలి, హరిప్రసాద్, రమణయ్య, నరేష్‌కుమార్, పటేల్, శివకుమార్, రాజేంద్రకుమార్‌ను సన్మానించారు. కార్యక్రమంలో మునిగిరీష్, శ్రీధర్‌రెడ్డి, జీజీనాయుడు, మయూరి శ్యామ్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలి



గూడూరు అర్బన్, జూలై 1: పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవడం ద్వారా డెంగ్యూని నివారించ వచ్చునని వైద్యశాఖ సబ్ యూనిట్ అధికారి రామరాజు అన్నారు. సాధుపేటలో వైద్యశాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యతిరేక మాసోత్సవంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... అపరిశుభ్ర వాతావరణం వలన దోమలు పెరిగి డెంగ్యూకి కారణమవుతుందన్నారు. సిబ్బంది విక్టోరియా, శకుంతల తదితరులు పాల్గొన్నారు.

తాగునీటి సరఫరాకు అంతరాయం

గూడూరు అర్బన్, జూలై 1: పట్టణానికి తాగునీరు అందించే పైపులైన్ల మరమ్మతుల కారణంగా ఈ నెల 3, 4 తేదీల్లో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు సోమవారం చెప్పారు. ప్రజలు గమనించి నీటిని పొదుపుగా వినియోగించుకోవాలన్నారు.

శ్రీనిధి రుణాలు పొందండి



కోట, జూలై 1: వాణిజ్య బ్యాంకుల్లో తీసుకున్న శ్రీనిధి లోన్‌ను సకాలంలో చెల్లించి మలి విడత రుణాలు పొందాలని వెలుగు సీసీలు ప్రసాద్, శంకరయ్య, భాస్కర్ చెప్పారు. మండల పరిధిలోని సిద్ధవరంలో సోమవారం శ్రీనిధి రుణాలపై సంఘ అధ్యక్షురాలితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొత్తపట్నం, సిద్ధవరం పంచాయతీల్లో పొదుపు సంఘాల మహిళలు శ్రీనిధి రుణాలు పొందేందుకు నివేదికలు తయారు చేయాలన్నారు. 2024-25 ఆర్థిక సంవత్సరానికి అర్హుల జాబితాను తయారు చేయాలన్నారు.

బడి ఈడు పిల్లలను పాఠశాలలో చేర్పించండి



చిల్లకూరు, జూలై 1: తల్లిదండ్రులకు చదువు ప్రాముఖ్యంపై అవగాహన కల్పించి బడి ఈడు పిల్లలను పాఠశాలకు పంపించేలా మండలంలోని చింత వరం జడ్పీ ఉన్నత పాఠశాల విద్యార్థులు, ఉపాధ్యాయులు నేను బడికి పోతా కార్యక్రమంలో భాగంగా అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం రఫూఫ్ మాట్లాడుతూ గ్రామాల్లో పిల్లలను గుర్తించి వారు బడికి వచ్చేలా చర్యలు చేపట్టామన్నారు. తలిదండ్రులు పిల్లలను పనులకు పంపకుండా బడికి పంపాలన్నారు. కార్యక్రమంలో హెచ్‌ఎం శివసుబ్రమణ్యం, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

నగదు ప్రోత్సాహక బహుమతి


చిల్లకూరు, జూలై 1: మండలంలోని పారిచెర్లవారిపాళెం జడ్పీ ఉన్నత పాఠశాలలో చదవిన సాజిదా టెన్త్‌లో 539 మార్కులు సాధించడంతో సోమవారం చేడిమాలకు చెందిన రాజనేని రామానాయుడు చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ. 10వేలను అందజేశారు. ఈ సందర్భంగా ఇన్‌చార్జీ హెచ్‌ఎం చంద్ర మాట్లాడుతూ... కష్టపడి చదివి ఉన్నత స్థానాలకు చేరుకోవాలన్నారు. తల్లిదండ్రులకు, పాఠశాలకు మంచి పేరు తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షుడు రాజనేని పిచ్చయ్యనాయుడు, మాధవయ్య, వీవీ కుమార్, ప్రజేంద్రరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజధాని ఏదో చెప్పుకోలేని స్థితిలో ఉన్నాం

ఎమ్మెల్యే కురుగొండ్ల

బాలాయపల్లి, జూలై 1: గత ఐదేళ్ల పాలనలో రాష్ట్ర రాజధాని ఏదో చేప్పుకోలేని దుస్థితిలో ఉన్నామని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ అన్నారు. సోమవారం మండల పరిధిలోని బాలాయపల్లి, వెంగమాంబపురంలలో ఫించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వెంగమాంబపురంలో ఏర్పాటు చేసిన సభలో ఎమ్మెల్యే మాట్లాడుతూ... తమ పార్టీ అధినేత చంద్రబాబు సీఎం అవగానే రాజధాని అమరావతిలో పనులను వేగంగా చేపడుతున్నారన్నారు. రాష్ట్రంలో పేదరికం అనేది లేకుండా చేయడమే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నారన్నారు. అంతకుముందు ఎన్టీఆర్, చంద్రబాబు చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పార్టీ మండల అధ్యక్షుడు రాయి మస్తాన్ నాయుడు, ప్రధాన కార్యదర్శి కూను శ్రీహరి, నాయకులు భాస్కర్‌రావు, సి.సి.నాయుడు, కె.రామచంద్ర నాయుడు, బి.కల్యాణ్ రెడ్డి, తహసీల్దార్ కె పుల్లారావు, ఎంపీడీవో ఎ.అరుణ తదితరులు పాల్గొన్నారు.

విజయోత్సవ ర్యాలీకి తరలిరండి



దిశా నిర్దేశం చేస్తున్న మధుసూదన్‌రెడ్డి

వాకాడు, జూలై 1 : ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం వాకాడు మండలానికి ఈ నెల 4న వస్తున్న పాశం సునీల్‌కుమార్ విజయోత్సవ ర్యాలీకి పెద్ద ఎత్తున కూటమి నాయకులు, కార్యకర్తలు, అభిమానులు తరలిరావాలని టీడీపీ మండల అధ్యక్షుడు డి.మధుసూదన్‌రెడ్డి కోరారు. మండలంలోని ఏఎంసీ కార్యాలయం వద్ద జరిగిన పార్టీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... వాకాడు అశోక్‌పిల్లర్ నుంచి బీసీ కాలనీ మీదుగా గొల్లపాళెం వరకు ద్విచక్రవాహన ర్యాలీ కొనసాగుతుందన్నారు. గూడూరు బీజేపీ కన్వీనర్ పి.పురుషోత్తమరెడ్డి, డి.కృష్ణమూర్తి, నందగోపాల్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, విజయశేఖర్‌రెడ్డి, ఎం.గోవిందయ్య, వి.సంపత్‌కుమార్, వల్లిప్రసాద్, ద్వారకానాథ రెడ్డి, టి.మోహన్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న సీఎం: పాశిం



పింఛన్ అందజేస్తున్న ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్

గూడూరు, జూలై 1: ఎన్నికల సమయంలో అవ్వాతాతలకు పింఛన్ పెంచుతానని ఇచ్చిన హామీను నిలబెట్టుకుని వృద్ధులకు భరోసాగా నిలిచిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందని ఎమ్మెల్యే పాశిం సునీల్‌కుమార్ అన్నారు. సోమవారం పట్టణం సహా పలు ప్రాంతాల్లో లబ్ధిదారులకు పించన్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఐదేళ్లకు కేవలం రూ.వెయ్యి అది సంవత్సరానికి రూ.250 లెక్కన పెంచిందన్నారు. సీఎం చంద్రబాబు ఏకమొత్తంగా రూ.1000 పెంచి రూ.4వేలు చేశారన్నారు. ఏప్రిల్ నెల నుంచే పింఛన్‌ను వర్తింప చేసి మరో రూ.3 వేలు అందించారన్నారు. ఉదయం 6గంటలకే లబ్ధిదారుల ఇంటి వద్దకే వెళ్లి పెంచిన పింఛన్‌ను పంపిణీ చేయడంతో వారి ఆనందానికి హద్దుల్లేకుండా పోయింది. పులిమి శ్రీనివాసులు, శివకుమార్, నాగరాజు, మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. 7వ వార్డులో చంద్రబాబు చిత్రపటానికి ఎమ్మెల్యే పాశిం సతీమణి సంధ్యారాణి పాలాభిషేకం చేసి పింఛన్ల పంపిణీ చేశారు. సొసైటీకాలనీలో టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్‌కుమార్, నెల్లటూరులో టీడీపీ కార్యదర్శి రాష్ట్ర నెలబల్లి భాస్కర్‌రెడ్డి సమా గ్రామాలలో కూటమి నాయకులు పింఛన్లు అందజేశారు.

అవ్వాతాతల కళ్లలో ఆనందం చూశా: విజయశ్రీ



సూళ్లూరుపేట పట్టణంలో ఫింఛన్ అందిస్తున్న ఎమ్మెల్యే విజయశ్రీ

సూళ్లూరుపేట, జూలై 1: అవ్వాతాతల కళ్లలో ఆనందం చూశానని పెంచిన ఫించన్ల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ అన్నారు. సోమవారం సూళ్లూరుపేట పట్టణంలోని సూళ్లూరు, కోళ్లమిట్ట, రాఘవయ్యపేట, సాయినగర్ తదితర ప్రాంతాల్లో పెంచిన ఫించన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారు. ముందుగా ఆమె పార్టీ నాయకులు, అధికారులతో కలిసి సూళ్లూరు సచివాలయ పరిధిలోని సూళ్లూరు, నాగరాజపురం ప్రాంతాల్లో ఉదయం 6 గంటలకే లబ్ధిదారుల ఇళ్లకెళ్లి ఫించన్లను అందజేశారు. అనంతరం ఆర్టీసీ బస్టాండు వద్ద ముఖ్యమంత్రి చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. అంబేడ్కర్, గాంధీజీ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళి అర్పించారు. ఫించన్ల ప్రవేశపెట్టింది, పెంచింది టీడీపీయే అని ఆమె పేర్కొన్నారు. ఎన్నికల కోడ్ అమలులో ఉన్న సమయంలో సచివాలయ సిబ్బంది ద్వారా ఇంటి వద్దకే ఫించన్ అందజేయాలని ఈసీ ఆదేశాలిచ్చిన వలంటీర్లు లేనిదే సాధ్యంకాదని కుంటి సాకులు చెప్పి అనేక మంది వృద్ధులను పొట్టన పెట్టుకుందన్నారు. సచివాలయ సిబ్బందితో ఇంటింటికి ఫించన్ ఇచ్చి ప్రజల వద్దకే పాలనను తీసుకెళ్లిన ఘనత సీఎం చంద్రబాబుకే దక్కుతుందన్నారు. అనంతరం మండల పరిధిలోని మంగళంపాడులో కూడా ఎమ్మెల్యే ఫించన్ల పంపిణీలో పాల్గొన్నారు. మండలంలోని అన్ని గ్రామాల్లో ఉదయం నుంచే ఫించన్ల అందజేసే కార్యక్రమాన్ని పగడ్బందిగా చేశారు. ఆయా కార్యక్రమాల్లో టీడీపీ నాయకులు ఆకుతోట రమేష్, ఏజీ కిషోర్, మాధవనాయుడు, మున్సిపల్ కమిషనర్ గంగాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

పేదరికం లేని రాష్ట్రంగా ఏపీ: కురుగొండ్ల



వెంకటగిరి పట్టణంలో పింఛన్లు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే రామకృష్ణ

వెంకటగిరి, జూలై 1: పట్టణంలోని 5, 6, 7, 9 వార్డుల్లో లబ్ధిదారులకు ఎమ్మెల్యే పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధాప్యంలో ఉన్న వారికి పింఛన్లు ఇచ్చి ఆదుకోవాలని ఎన్టీఆర్ ఈ పథకాన్ని ప్రవేశ పెడితే దాన్ని అంచెలంచెలుగా పెంచింది సీఎం చంద్రబాబని చెప్పారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీ మేరకు వృద్ధాప్య పింఛను నెలకు రూ.4వేలు చేసి, వికలాంగులకురూ రూ.6వేలు, డయాలసిస్ బాధితులకు రూ.15 వేలు అందించామని ఎమ్మెల్యే అన్నారు. జి.మురళి, బి.రాజేశ్వరరావు, కాపా శ్రీనివాసులు నాయుడు, ఏ.సత్యనారాయణ, టి.క్రిష్ణయ్య, ఎం.బాబు తదితరులు పాల్గొన్నారు.

డక్కిలి: ప్రతి ఇంటికీ వెళ్లి అవ్వాతాతలకు పింఛను అందిస్తుంటే వారి కళ్లల్లో ఆనందం కనిపించిందని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ చెప్పారు. డక్కిలి మండలం నాగవోలు వడ్డిపల్లి, మోపూరు రోడ్డు, డి.ఉప్పరపల్లి, గొల్లపల్లిల్లో ఇంటింటికీ వెళ్లి పింఛన్లు పంపిణీ చేశారు. వృద్ధాప్యంలో వారికి అండగా ఇంటి పెద్ద బిడ్డగా నివాలన్న ఉద్దేశంతో సీఎం ఈ నిర్ణయం తీసుకున్నారన్నారు. డి.ఉప్పరపల్లి, నడింపల్లెల్లో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జడ్పీటీసీ మాజీ సభ్యుడు ఎ.రామచంద్రయ్య నాయుడు, పార్టీ మండల అధ్యక్షుడు పి.కోటేశ్వరరెడ్డి, డి.ఉప్పరపల్లి సర్పంచ్ ఏ.ఎం.రత్నం, టీడీపీ అధికార ప్రతినిధి ఏ.శ్రీరాములు నాయుడు, ఆర్.రాజా, ఎంపీడీవో లలీలామాధురి తదితరులు పాల్గొన్నారు

అభివృద్ధి ప్రదాత చంద్రబాబు



నాయుడుపేట పట్టణంలో పింఛన్ పంపిణీలో నెలవల - తడలో పింఛన్ల పంపిణీ - చిల్లకూరులో చంద్రబాబు చిత్రపటానికి పాలాభిషేకం

నాయుడుపేట టౌన్, జూలై 1: అభివృద్ధి ప్రదాత ముఖ్యమంత్రి చంద్రబాబు అని మాజీ ఎంపీ, సూళ్లూరుపేట నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రహ్మణ్యం అన్నారు. పట్టణంలోని మార్కెట్ వీధిలో సోమవారం ఉదయం 6 గంటలకు ఎన్టీఆర్ భరోసా పింఛన్ పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రూ.200 ఉన్న పింఛనును ఒక్కసారి రూ. 1000కి పెంచిన చంద్రబాబు, ఆ తరువాత రూ.2వేలు చేసి ప్రస్తుతం రూ.4వేలు అందిస్తున్నారన్నారు. ఏఎంసీ మాజీ చైర్మన్ విజయభాస్కర్‌రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో సీఎం చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో రఫీ, ఎన్.రాజేష్, పి.భాస్కర్, జి.లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

పెళ్లకూరు: మండలంలోని కొత్తూరు, తాళ్వాయిపాడుల్లో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను మాజీ ఎంపీ నెలవల సుబ్రహ్మణ్యం పంపిణీ చేశారు. కొత్తూరు గ్రామంలో నడవలేని స్థితిలో ఉన్న 95 ఏళ్ల వృద్ధురాలి ఇంటికి వెళ్లి పింఛన్ అందజేశారు. సచివాలయ ఉద్యోగులతో పాటు టీడీపీ నాయకులు ఇంటింటికి వెళ్లి పింఛన్‌లను పంపిణీ చేశారు. పెళ్లకూరులో పేరం రమేష్‌నాయుడు, కొత్తూరులో సంచి కృష్ణయ్య, చిల్లకూరులో పి.రాజగోపాల్‌రెడ్డి తదితరులు ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ జరిగింది. ఎంపీడీవో అన్నపూర్ణరావు తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట టౌన్ : పట్టణ పరిధిలో ఉదయం 5 గంటల నుంచే పింఛన్ల పంపిణీని ప్రారంభించినట్లు మున్సిపల్ కమిషనర్ జనార్దన రెడ్డి తెలిపారు. మున్సిపాలిటీ పరిధిలో 4,177 మందికి అందించడానికి లక్ష్యంగా పెట్టుకున్నామని చెప్పారు. సోమవారం సాయంత్రానికి 95 శాతం పంపిణీ చేసినట్లు తెలిపారు. మండలంలో 5,999 పింఛన్లను అందజేసే లక్ష్యంగా ఏర్పాటు చేయగా, సాయంత్రానికి 96.58 శాతం పంపిణీని చేసినట్లు ఎంపీడీవో ప్రేమ్‌రాజ్‌కుమార్ తెలిపారు.

తడ: గ్రామాల్లో పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలో జరిగింది. కాదలూరులో ఎమ్మెల్యే నెలవల విజయశ్రీ, రామాపురంలో మాజీ ఎంపీ వెలగపల్లి వరప్రసాద్‌రావు, భీములవారిపాళెంలో టీడీపీ రాష్ట్ర కార్యదర్శి బొమ్మన శ్రీధర్, వాటంబేడులో టీడీపీ మత్స్యకార నాయకుడు బి.పళణి, ఇరకంలో టీడీపీ నాయకుడు జయపాల్, కారూరులో నీలకంఠం, జీవ, పూడిలో సెల్వంల ఆధ్వర్యంలో 7వేల రూపాయల పింఛన్ మొత్తాలను లబ్ధిదారులకు అందజేశారు.

చిల్లకూరు: మండలంలోని గొల్లపాళెంలో ఎన్టీఆర్ భరోసా పింఛన్లను టీడీపీ సీనియర్ నాయకుడు తానంకి నానాజీ ఆధ్వర్యంలో అందించారు. చిల్లకూరు పట్టాభిరామిరెడ్డి, కొండా రామచంద్రారెడ్డి, దాసరి రాము, బెల్లకొండ శివకుమార్, నవీన్‌చంద్ర తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా మండలంలోని తిప్పగుంటపాళెంలో టీడీపీ మండల అధ్యక్షుడు ఉచ్చూరు వెంకటేశ్వర్లురెడ్డి, శ్రీనివాసులురెడ్డి, ఓడూరులో తెలుగు మహిళ రాష్ట్ర కార్యదర్శి గుండాల లీలావతి కూటమి నాయకులతో కలిసి పింఛన్లు పంపిణీ చేశారు.

కోట: మండల పరిధిలోని పలు గ్రామాల్లో సోమవారం పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలా జరిగింది. మండలంలోని 7,156 పింఛన్లకు సంబంధించి 4,94,900 రూపాయలను మంజూరు కావడం జరిగింది. అందులో సాయంత్రంకల్లా ఆయా ఎంపీడీవో శంకరయ్య, తహసీల్దారు నాగరాజరావు సచివాలయ సిబ్బంది, టీడీపీ నాయకులు ఇంటింటా తిరిగి 6,287 మంది పింఛన్ దారులకు నగదు పంపిణీ చేశారు. కోట పట్టణంతోపాటు పరిసర గ్రామాల్లో టీడీపీ నాయకులు సర్వోత్తమరెడ్డి, జలీల్ అహ్మద్, మోహన్‌రెడ్డి, మధుయాదవ్, దశరథరామిరెడ్డి, రమేష్, కోటేశ్వరరెడ్డి, జి.సుష్మారెడ్డి, వెంకటకృష్ణారెడ్డి, భాస్కర్‌రెడ్డి, మస్తాన్ బాషా ఆధ్వర్యంలో పింఛన్ల పంపిణీ పండుగ వాతావరణంలా జరిగింది.

చిట్టమూరు: టీడీపీ మండల కన్వీనర్ గణపర్తి కిషోర్‌నాయుడు ఆధ్వర్యంలో చిట్టమూరు, కొత్తగుంట తదితర గ్రామాల్లో లబ్ధిదారులకు పెంచిన పింఛను పంపిణీ చేయగా పలు చోట్ల కేక్‌లు కట్ చేసి పంచిపెట్టారు. సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే పాశం సునీల్‌కుమార్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. పలు చోట్ల సీఎంకు దిష్టి తగలకూడదంటూ టెంకాయలు, గుమ్మడికాయలు కొట్టారు. కొత్తగుంటలో వృద్ధురాలు కిష్టమ్మ పింఛన్ తీసుకుని బాబు చిత్రపటం చూపించి తన సంతోషాన్ని వ్యక్తం చేసింది. ఈ కార్యక్రమంలో గణపర్తి గోపాల్ నాయుడు, బాబునాయుడు, మోహన్‌నాయుడు, సర్పంచ్ కోటయ్య, బషీర్, శతీష్, సుధ, బాలక్రిష్ణ, సురేష్ తదితరులు ఉన్నారు.

వాకాడు: రాష్ట్ర ప్రభుత్వం జూలై 1న సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా రూ.3వేల నుంచి పెంచిన రూ.4వేల పింఛనును మండలంలోని 19 పంచాయతీల్లో పండగ వాతావరణంలో పంపిణీ చేశారు. దువ్వూరు మధుసూదన్‌రెడ్డి, తుమ్మల మోహన్‌నాయుడు, కుంచం దయాకర్, యర్రబోతు రాజగోపాల్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఓజిలి: మండలంలో పింఛన్ల పంపిణీలో సూళ్లూరుపేట టీడీపీ ఇన్‌చార్జి నెలవల సుబ్రమణ్యం పాల్గొన్నారు. ఆయా గ్రామాలలో పింఛన్లు అందుకున్న లబ్దిదారులు తమకు ఈ పర్యాయం సీఎం చంద్రబాబు ఇచ్చిన హామీ మేరకు అందిన మొత్తంపై వారి ముఖాల్లో ఆనందం వెల్లివిరిసింది. కాగా ఆయా గ్రామాలలో జరిగి ఈ కార్యక్రమాలలో పార్టీ మండల యంత్రాంగం పూర్తిస్థాయిలో పాల్గొన్నారు.

దొరవారిసత్రం: మండలంలో 11 సచివాలయాల పరిధిలో 4916 మంది ఫించన్‌దారులు ఉండగా, వారిలో 4195 మందికి పంపిణీ చేశారు. ఎమ్మెల్యే విజయశ్రీ పంపిణీని పర్యవేక్షించారు. టీడీపీ మండల అధ్యక్షుడు శ్రీనివాసులునాయుడు, నాయకులు పామంజి శ్రీనివాసులు, తిరుమూరు సుధాకర్‌రెడ్డి, దేవాడి సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

భరోసా కల్పించింది



ఎన్నికల సమయంలో సీఎం చంద్రబాబునాయుడు ఇచ్చిన మాట ప్రకారం పింఛన్ పెంచి ఇవ్వడం భరోసాను కల్పించింది. గత ప్రభుత్వంలో 1000 రూపాయలు పెంచేందుకు ఐదేళ్లు పట్టింది. రూ.3వేలు ఉన్న పింఛన్‌ను ఒకేసారి రూ. 1000 పెంచి రూ. 4వేలు చేయడంతోపాటు ఏప్రిల్ నెల నుంచే పింఛన్ ఇస్తామని చెప్పి రూ. 7వేలు ఇవ్వడం ఆనందాన్ని నింపింది. నాలాంటి వారికి పెంచిన పింఛన్ ఎంతో ఉపయోగపడుతుంది.

\- కొళ్లాపురమ్మ, చిల్లకూరు మండలం

మాలాంటోళ్లకు వరం



పెంచిన పింఛన్ మాలాంటి దివ్యాంగులకు వరం. మంచానికే పరిమితమైన నాకు గత ప్రభుత్వం నెలకు రూ. 3వేలు పింఛన్ అందించేది. ఇప్పుడు సీఎం చంద్రబాబు రూ. 3వేలను రూ. 6వేలుగా చేసి అందిస్తున్నారు. ఈ పింఛన్‌తో పోషణభారం కొంత తగ్గుతుంది. ఇంటి పెద్దగా ఆలోచించి చంద్రబాబు పింఛన్‌ను రూ.6వేలు ఇవ్వడం సంతోషంగా ఉంది.

\- డీఆర్ దేవరాజ్, బాలాయపల్లి మండలం

చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి



గూడూరులో చట్టాలపై అవగాహన కల్పిస్తున్న డీఎస్పీ

గూడూరు, జూలై 1: చట్టాల పేర్ల మార్పుపై ప్రజలు అవగాహన కలిగి ఉండాలని డీఎస్పీ సూర్యనారాయణరెడ్డి అన్నారు. సోమవారం పాత బస్టాండు సమీపంలో పోలీస్‌శాఖ ఆధ్వర్యంలో చట్టాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... మహిళల భద్రతకు, ప్రజల రక్షణకు నూతన చట్టాలు అమలులోకి వచ్చాయన్నారు. బ్రిటీష్ కాలం నాటి చట్టాల స్థానంలో కొత్త చట్టాలను సోమవారం నుంచి దేశవ్యాప్తంగా అమల్లోకి వచ్చాయన్నారు. నూతన చట్టాల ద్వారా నిర్ణీత కాలంలో బాధితులకు కోర్టులో న్యాయం జరుగుతుందని తప్పుడు కేసులు పెట్టేవారిపై చర్యలు తీసుకునే అవకాశం ఉంటుందన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో సీఐ రవికిరణ్, ఎస్ఐలు శ్రీహరిబాబు, సుధీర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

నాయుడుపేట: చట్టాలతో ప్రజలకు రక్షణ ఉంటుందని నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. పట్టణంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద కొత్తగా అమల్లోకి వచ్చిన చట్టాలపై అవగాహన కల్పించారు. చట్టాలు వ్యక్తిగత భావ వ్యక్తీకరణ స్వేచ్ఛకు హామీ ఇస్తున్నాయన్నారు. అనంతరం కరపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో అర్బన్ సీఐ శ్రీనివాస్‌రెడ్డి, ఎస్ఐ గోపీ తదితరులు పాల్గొన్నారు.

వెంకటగిరి టౌన్: భారతీయ చట్టాలపై న్యాయ వ్యవస్థ కీలక మార్పులు చేసిందిన సీఐ సంగమేశ్వరరావు చెప్పారు. సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఆయన మాట్లాడుతూ అన్ని పోలీస్ స్టేషన్లలో జీరో ఎఫ్ఐఆర్, సమ న్యాయం జరుగుతుందన్నారు. తల్లిదండ్రులపై వారి పిల్లలు స్నేహంతో మెలగాలన్నారు. ఏఎస్ఐ రమణయ్య, సిబ్బంది పాల్గొన్నారు.

సూళ్లూరుపేట: కొత్తగా వచ్చిన చట్టాల పై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని నాయుడుపేట డీఎస్పీ శ్రీనివాసులు రెడ్డి అన్నారు. సోమవారం ఆయన సూళ్లూరుపేటలో పోలీసు సిబ్బందితో కలిసి ఆర్టీసీ బస్టాండు వద్ద కరపత్రాలు అందజేసి క్షుణ్ణంగా వివరించారు. సీఐ మధుబాబు, ఎస్ఐ కోట రహీం రెడ్డి తదితరులు ఉన్నారు.

త్వరలో 'రాం భజరంగ్' విడుదల

హీరో సందీప్ మాధవ్



తిరుమల, జూలై1(ఆంధ్రజ్యోతి): త్వరలో 'రాం భజరంగ్' చిత్రం విడుదల కానుందని హీరో సందీప్ మాధవ్ తెలిపారు. ఆ చిత్ర దర్శకుడు సుధీర్ వర్మతో కలిసి సోమవారం తిరుమల శ్రీవారిని దర్శించుకున్న సందీప్ మాధవ్ ఆలయం ముందు మీడియాతో మాట్లాడారు. రాం భజరంగ్ చిత్రంలో హీరో రాజ్ తరుణ్‌తో కలిసి నటిస్తున్నట్టు తెలిపారు. తిరుమలలో భక్తుల సౌకర్యాలు గతానికంటే మెరుగుపడ్డాయన్నారు.

శ్రీవారి హుండీ

ఆదాయం రూ.3.94 కోట్లు

తిరుమల, జూలై1(ఆంధ్రజ్యోతి): తిరుమల శ్రీవారి హుండీ ఆదాయం రూ.3.94 కోట్లు లభించింది. శనివారం ఉదయం నుంచి రాత్రి వరకు భక్తులు సమర్పించిన హుండీ కానుకలను టీటీడీ ఆదివారం లెక్కించింది.

అగ్రశ్రేణి జీఎస్టీ చెల్లింపు సంస్థలుగా శ్రీసిటీ, ఐఎఫ్ఎఫ్



శ్రీసిటీ, జూలై 1: తిరుపతిలోని సెంట్రల్ గూడ్స్ అండ్ సర్వీసెస్ ట్యాక్స్ (సీజీఎస్టీ) కమిషనరేట్ పరిధిలో వస్తుసేవల పన్ను (జీఎస్టీ) ఏడవ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకటించిన అవార్డుల్లో శ్రీసిటీకి ప్రత్యేక గుర్తింపు దక్కింది. సీజీఎస్టీ చెల్లింపుల్లో అగ్రశ్రేణులుగా ప్రకటించిన ఆరు సంస్థల్లో శ్రీసిటీ ప్రైవేట్ లిమిటెడ్, ఇంటర్నేషనల్ ఫ్లేవర్స్ అండ్ ఫ్రాగ్రెన్సెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ (ఐఎఫ్ఎఫ్) ఎంపికయ్యాయి. జీఎస్టీ అడిషనల్ కమిషనర్ బ్రిజ్‌లాల్ మీనా, జాయింట్ కమిషనర్ హరిహరన్, చార్టెడ్ అకౌంటెంట్ ఫల్గుణ చేతుల మీదుగా శ్రీసిటీ తరపున శ్రీసిటీ డైరెక్టర్(ఫైనాన్స్) సుధాకర్‌రెడ్డి, ఐఎఫ్ఎఫ్ తరపున సంస్థ సీనియర్ అధికారి వెంకట్ భాస్కర్ అవార్డులను అందుకున్నారు.

ముగిసిన కోటమ్మ ఉత్సవాలు



కోట, జూలై 1 : కోట గ్రామదేవత కోటమ్మ అమ్మవారి ఉత్సవాలు సోమవారం ముగిశాయి. గతనెల 29న అమ్మవారి ఉత్సవాలు ప్రారంభమై అంగరంగవైభవంగా జరిగాయి. ఈ ఉత్సవాలకు పలు జిల్లాల నుంచి ప్రముఖులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఉత్సవాలు ముగింపు సందర్భంగా కోటమ్మ పట్టణంలో మేళతాళాల నడుమ ఊరేగారు. ఈ సందర్భంగా అమ్మవారికి భక్తులు కర్పూర నీరాజనాలు సమర్పించారు.

జాతీయస్థాయి కుస్తీ పోటీలకు గురుకులం విద్యార్థుల ఎంపిక



ఎంపికైన క్రీడాకారులతో పాఠశాల హెచ్‌ఎం, పీఈటీ

కోట, జూలై 1 : పట్టణంలోని అంబేడ్కర్ బాలుర గురుకుల విద్యార్థులు జాతీయస్థాయి కుస్తీ పోటీలకు ఎంపికయ్యారు. కళాశాలకు చెందిన శివయ్య 48 కిలోల విభాగం, రాకేష్ 45 కిలోల విభాగంలో ఎంపికయ్యారు. ఇటీవల చిత్తూరు జిల్లాలో జరిగిన రాష్ట్రస్థాయి కుస్తీ పోటీల్లో క్రీడాకారులు ప్రతిభ కనబరచి జాతీయ స్థాయికి ఎంపికయ్యారు. ఈనెల 5, 6, 7 తేదీల్లో ఉత్తరాఖండ్‌లో జరిగే జాతీయ కుస్తీ పోటీల్లో ప్రాతినిధ్యం వహిస్తారు. క్రీడాకారులను, పీఈటీ రమణయ్యను ప్రిన్సిపాల్ వెంకటేశ్వర్లు అభినందించారు.

వర్షం... విద్యుత్ సరఫరాకు అంతరాయం

సూళ్లూరుపేట, జూలై 1: సూళ్లూరుపేట పట్టణంలో సోమవారం రాత్రి ఉరుములు, మెరుపులు, ఈదురు గాలులతో కూడిన వర్షం కురిసింది. వర్షానికి ఈదురు గాలులు తోడవడంతో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలిగింది. బాపూజీ వీధిలోని లక్ష్మీభవన్ హోటల్ సమీపంలో విద్యుత్ తీగలపై ఫ్లెక్సీ పడడంతో ఈ ప్రాంతంలో దాదాపు గంటపాటు విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. సమాచారం అందుకున్న విద్యుత్ శాఖ అధికారులు సంఘటనా స్థలానికి చేరుకుని తీగలపై పడ్డ ఫ్లెక్సీని తొలిగించి రాత్రి 11 గంటలకు విద్యుత్ సరఫరాను పునరుద్ధరించారు.